


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 24 అక్టోబర్ 2025

పేజీలు 16


## ఊ.. కొడతారా..

# ఉలిక్కి పడేలా చే(వ)స్తారా..!




### ఎంపీపీ అవిశ్వాసానికి వైసీపీ "సిద్ధం "....!

- మైండ్ గేమ్ తోఎంపీటీసీ లకు టీడీపీబంపరాఫర్ ....!
- సైలెంట్ గా స్కెచ్ సెట్ చేస్తున్న సైకిల్ పార్టీ....?
- విశ్వసనీయతతో ముందుకు పోదాం అంటున్న వైసిపి...!
- అవిశ్వాసానికి డుమ్మా కొట్టే పనిలో కొందరు ఎంపీటీసీలు....?

02

ఈనెల 30న జరిగే ఎంపీపీ అవిశ్వాస తీర్మానానికి ఇరు పార్టీల నాయకులు కసరత్తు ముమ్మరం చేశారు.అయితే అధికార టిడిపికి ఎంపీటీసీల సంఖ్యా బలం తక్కువగా ఉన్నందున ప్రతిపక్ష వైయస్సార్సీపి పార్టీలో టిడిపి మైండ్ గేమ్ తో కొందరు ఎంపీటీసీలకు బంపరాపర్ ఇస్తూ అలజడి సృష్టిస్తోందని వైసిపి భావిస్తోంది. అయితే 13 మంది ఎంపీటీసీలతో వైఎస్సార్సీపీ బలం ఉన్నప్పటికీ సమన్వయం చేయలేక బలహీనపడ్డారా....? లేక గీత దాటేందుకు సిద్ధంగా ఉన్న ఎంపీటీసీలను నియంత్రించలేకపోతున్నారా.. ఈ బలహీనతనే అధికార టిడిపి పార్టీ సైలెంట్ గా స్కెచ్ వేస్తూ సెట్ చేస్తుందా అన్న ఊహాగానాలు చిత్ర విచిత్రాలకు గురి చేస్తున్నాయి.

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:




## ఆసుపత్రిలో దొంగలు పడ్డారు..

### ఆక్సిజన్ పైపులను కత్తిరించుకు వెళ్లిన దొంగలు

- ప్రతినెల 25 లక్షల వ్యయంతో సెక్యూరిటీకి అప్పనంగా నిధులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- ఆనాడు మాయమైన టీవీ ఏమైందో ఇప్పటికీ తెలియదు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగలు నిత్యం భీభత్సం సృష్టిస్తున్నారు. ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కీలక వైద్య విభాగంలో రెండు రోజుల క్రితం ఆక్సిజన్ పైప్ లైన్ ఏకంగా కత్తిరించుకొని ఎత్తుకెళ్లినట్లుగా విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రతినెల 25 లక్షల వ్యయంతో సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకొని అప్పనంగా వారికి కట్టబెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో నిత్యం దొంగతనాలు ద్విచక్ర వాహనాల ఎత్తుకెళ్లిన ఘటనలు రోజుకు ఒక్కసారైనా జరగనిదే ఆసుపత్రి నడవని పరిస్థితి నెలకొంది. చీకటి పడితే సెల్ఫోన్

మిగతా 3లో

## 30 ఏళ్ల క్రితం గుమస్తా..

# నేడు రూ. 30 కోట్ల అధిపతి!

- అనంతపురం 80 ఫీట్ రోడ్‌లో మెడికల్ మాఫియా డాన్ సంచలనం
- లైసెన్స్ లేకుండా విచ్చలవిడిగా మందుల అమ్మకాలు డ్రగ్ ఇన్స్పెక్టర్ మౌనం ఎందుకు?
- ప్రిస్క్రిప్షన్ లేకపోయినా ఎవరికైనా మందులు!

ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టిన వ్యాపారం!




**అనంతపురం నగరంలోని 80 ఫీట్ రోడ్ ఇప్పుడు ఒక మెడికల్ మాఫియా గుట్టు రట్టవడంతో హాట్ టాపిక్‌గా మారింది. ఓ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు నిబంధనలను తుంగలో తొక్కుతూ విచ్చలవిడిగా మందుల అమ్మకాలతో రూ.కోట్లకు కోట్లు ఆర్జిస్తున్నట్లు సమాచారం.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్**

మూడు దశాబ్దాల క్రితం ఒక చిన్న మెడికల్ షాప్‌లో గుమస్తాగా పనిచేసిన వ్యక్తి, ఇప్పుడు రూ.30 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టిన అధిపతిగా మారాడని స్థానిక వ్యాపార వర్గాలు చెప్పుకుంటున్నాయి. లైసెన్స్ ఉన్నవారికే మందులు అమ్మాలి అనే చట్టం ఉన్నా, ఆయన వద్ద జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు, ప్రైవేట్ డాక్టర్లు నిర్బంధం లేకుండా మందులు కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు, ప్రిస్క్రిప్షన్ లేకుండా సాధారణ వ్యక్తులకు కూడా మందులు అమ్మడం, హైడ్రోకోడోన్, యాంటీడిప్రెసెంట్, స్టెరాయిడ్ వర్గాలకు చెందిన మందులు సులభం గా లభించడం ప్రజారోగ్యానికి ప్రమాదకరం అవుతోంది. డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి

మిగతా 3లో



**సుబ్బి పెళ్లి వెంకి చావుకు వచ్చిందో లేదో తెలియదు కానీ కార్యం ముగిసిపోయాక గంట కొట్టినట్లుగా తయారైంది ఇరిగేషన్ అథారిటీ బోర్డు అధికారుల తీరు. ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే..**

అనంతపురం, మేజర్ న్యూస్

## పారిన నీరు

# ఎవరికి లెక్క!?

### నేడు కలెక్టరేట్లో ఐఎబి సమావేశం

- సమావేశం వెనుక అంతు పట్టని కూటమి అధికార నాడి
- అనధికారికంగా పారిన ఆ నీటి లెక్క తేల్చేది ఎవరు?
- ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్న వైకాపా, కమ్యూనిస్టులు

నేడు అనంతపురం కలెక్టరేట్లో ఇరిగేషన్ అథారిటీ బోర్డు (ఐఎబి) సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చైర్మన్లు ఇరిగేషన్ ఎస్ఇ తదితర అధికారులు హాజరవుతున్నారు. కర్ణాటకలో మే 25న ఐఎబి. సమావేశం జరిగింది. జూన్ 15 కర్ణాటక బోర్డులో నీళ్లు వదిలినారు. అదే జూన్ 10న కనేకల్ ట్యాంకు కు చేరుకున్నాయి. సెప్టెంబర్ 5న హెచ్ఎల్సి కి నీళ్లు వదిలినారు. కాలువకు నీళ్లు వదిలి దాదాపు 50 రోజులు అవుతున్న నేడు ఐఎబి .సమావేశం జరపడంలో కూటమి ప్రభుత్వం అంతర్యేమిటో ప్రతిపక్ష నాయకులకు అర్థం కావడం లేదట. ఈ 50 రోజులు పారిపోయి నటువంటి నీరు ఏ ఆయకట్టు కుపారి నాయి. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికా రులు పర్మిషన్ లేకుండా గేట్లు ఇష్టాను సారంగా అధికారులు ఎత్తడంలో ఏ పాలకుని జోక్యం ఉంది. అసలు ఆ పారిన నీటిలో త్రాగునీరు ఎంత? సాగునీరు ఎంత?

మిగతా 3లో

## పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఒక వరం

### సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఒక వరమని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణం లోని తన కార్యాలయంలో గురువారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో వివిధ మండలా లకు చెందిన 92 కుటుంబాల కు రూ.54,61,355 లక్షల విలువైన చెక్కుల ను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఈ పథకం భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పట్టణంలో ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణ ఉండాలి...

### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రతి వార్డులో అధి కారుల పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అండర్ డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ, మంచినీటి వసతుల కల్పన పై ఆరా తీశారు. అలాగే పట్టణంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రజలకు సహక రించాలని వచ్చిన వినతులను వెనువెంటనే పరిష్కరించాలని, కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాలఅధికారులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

### వాడి వేడిగా విడపనకల్ మండల సర్వసభ్య సమావేశం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని మండల ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు . గురువారం విడపనకల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కరణం పుష్పావతి అధ్యక్షతన, ఇన్చార్జ్ ఎంపీడీవో సత్యబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో రైతుల సమస్యలపై వాడి వేడిగా చర్చ కొనసాగింది. రబీ సీజన్ ఆరంభమైనప్పటికీ సబ్సిడీ పప్పుశనగ పంపిణీ ప్రక్రియ ప్రారంభం కాలేదంటూ ప్రజా ప్రతినిధులు వాపోయారు. ఇప్పటిదాకా సబ్సిడీ పప్పు శనగ పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేదని మండల వ్యవసాయ అధికారి సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్ బాబు, జడ్పిటిసి సభ్యులు హనుమంతు, వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీత, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## భైరవానితిప్ప ప్రాజెక్టులో నేడు గంగా హారతి పూజకు తరలిరండి : కన్వీనర్ శ్రీరాములు





**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం భైరవానితిప్ప ప్రాజెక్టుకు కర్ణాటకలో వర్షం అధికంగా కురవడం వలన నీరు వచ్చి చేరినందున నేడు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు బిటిపి ప్రాజెక్టు దగ్గర జలహారతి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున బ్రహ్మసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బ్రహ్మసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు కోరుతున్నామన్నారు.

## ఊ..కొడతారా... ఉలిక్కి పడేలా చే(వ)స్తారా...!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇరువురి పార్టీలకు సంబంధించిన నేతలు ఎవరికి వారు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ మనసులో గుబులు ఉన్నప్పటికీ బయటికి గంభీరాన్ని ప్రదర్శిస్తున్నారు. వైయస్సార్సీపీకి సంబంధించి విశ్వసనీయతతో ముందుకు పోవాలని చూస్తున్న... అధికార పార్టీ టిడిపితో అంత సులువేం కాదనిపించేలా సందేహా లు అవిశ్వాసం దగ్గర పడే కొద్దీ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**ఎంపీటీసీల గ్రామాల్లో మొదలైన బేరసారాలు :** మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు సంబంధించి ఎంపీటీసీలకు సంబంధించిన బేరసారాలు అదే గ్రామానికి చెందిన టీడీపీ చోట మోటా నాయకుల ద్వారా సమాచారాన్ని ఎంపిటిసి లకు చేరవేస్తున్నారు. ఉన్నదే సంవత్సర కాలం... వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ ఓ రకమైన ప్రోక్బలాన్ని కల్పిస్తూ.. మీరు మాకు మద్దతు పలకపోయినా పర్లేదు... అవిశ్వాసానికి డుమ్మా కొడితే చాలు అన్న సందేహాన్ని కూడా ఆఫర్ చేస్తున్నారు.

**దాసరి వర్షస్ కాలువ :** ప్రస్తుత ఎంపీపీగా కొనసాగుతున్న దాసరి సునీత వర్సెస్ కాలువ వెంకటలక్ష్మి( ఎంపీపీ కావడానికి ప్రయత్నం చేస్తున్న మహిళ ) నువ్వా నేనా అంటూ వారి వారికి సంబంధించిన ఎంపీటీసీలకు మరింత చేరువై వారితో మంతనాలు సాగిస్తున్నారు. టిడిపి బంపర్ ఆఫర్లకు తలొగ్గ కుండా ఉండాలని కాలువ వెంకటలక్ష్మి పోరాటం చేస్తూనేఉంది. అయితే దాసరి సునీత ఎంపీపీ పదవి పట్టు కోల్పోకుండా ఉండేందుకు తనకు అవసరమైనటువంటి ఐదు మంది ఎంపీటీసీలకు రకరకాలుగా తనకు మీరు సహకారం అందించాలని... గతంలో కూడా నేను చాలా ఇబ్బందులు పడ్డానని... అందుకు మీరే సాక్ష్యం కూడా అంటూ.. మెప్పించి ఒప్పించేలా ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నట్లు విశ్వసనీయసమాచారం.

**వైసిపి ఎంపీటీసీ లకు టూర్ ప్లాన్ :** 13 మంది వైస్సార్సీపీ ఎంపీటీసీలు పట్టు జారకోకుండా అవిశ్వాసంలో నెగ్గే విధంగా కార్యాచరణ సాగేలా టూర్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అధికార టిడిపి స్కెచ్ కు చిక్కకుండా ఎంపీటీసీలను కాపాడుకునే ప్రయత్నంలో వైయస్సార్సిపి పార్టీ ప్లాన్ టూర్ మంత్రంగాన్ని వాడుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో ఎవరి బలం ఎంతో తేల్చుకోవాలంటే ఈనెల 30న జరిగే అవిశ్వాస తీర్మానానికి ఇరువురు పార్టీలకు సంబంధించిన ఎంపీటీసీలను సమయస్ఫూర్తితో హాజరు పంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**వైయస్సార్సీపి మరో కొత్త వ్యూహం....?** ప్రస్తుతం ఉన్నటువంటి ఎంపీపీ అవిశ్వాసానికి మద్దతుగా... వైఎస్ఆర్సిపి కొత్త వ్యూహం అమలు చేయనుందా...? ఎంపీపీ అభ్యర్థితో పాటు, రెండు వైస్ ఎంపీపీ లకు కొత్త అభ్యర్థులను ఎంపిక చేస్తే ఎలా ఉంటుంది.... పార్టీలో సముచిత స్థానం కల్పించడం కోసమే ఈ ప్రయత్నం అన్న సంకేతాన్ని కూడా ఎంపీటీసీల్లో కలిగేలా చేస్తుందా... ప్రస్తుతం ఉన్నటువంటి వైయస్సార్సీపి వైస్ ఎంపీపీలుగా ఓసి బలిజ సామాజిక వర్గానికి చెందిన రామ్ గోపాల్, ఎస్టి సామాజిక వర్గానికి చెందిన సాకే జయలక్ష్మిని వైస్ ఎంపీపీలుగా కొనసాగుతున్నారు. అయితే ఈసారి అవకాశం కల్పించినట్లయితే ఓసి రెడ్డి సామాజిక వర్గానికి వైస్ ఎంపీపీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మరో వైస్ ఎంపీపీని కూడా కల్పిస్తే ఎలా ఉంటుంది... అన్న సుదీర్ఘ ఆలోచన ఎంపీపీ అవిశ్వాసానికి మార్గం సులభం అవుతుందా అన్న పరిస్థితి ని కూడా వైస్సార్సీపీ పరిగణలోకి తీసుకొని ఫలితం రాబట్టే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఈ అవిశ్వాస తీర్మానంలో ఊ... కొడతారా.. ఉలిక్కిపడేలా చే(వ)స్తారా అన్నది ఈనెల 30 వతేది దాక వేచి చూడాల్సిందే.

## పారిశుధ్య పనుల పరిశీలన

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ బాలస్వామి పరిశీలించారు. ముందుగా 66 వ వార్డు సచివాలయ పరిధిలోని 4 వ, 5 వ రోడ్డులో ఇంటింటి చెత్త సేకరణ పై ఆరాతీసారు అనంతరం ఆ సచివాలయ పరిధిలోని అన్ని వీధులని పర్యవేక్షిస్తూ ఇంటింటి చెత్త సేకరణ, కాలువలో పూడిక తీతపై పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని వార్డులలో జరుగుతున్న పారిశుధ్య పనులపై వార్డు ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రజల నుంచి మంచి స్పందన వచ్చేలా చూడాలని సదరు పారిశుధ్య సిబ్బందికి సూచించారు. హమాలీ కాలనీ 44 వ వార్డు సచివాలయ మరియు శ్రీనగర్ కాలనీ 52 వ వార్డు సచివాలయలో పారిశుధ్య పర్యవేక్షణ చేస్తూ రోడ్డు కు ఇరువైపుల గల పిచ్చి మొక్కలను తొలగించాలని అలాగే ఇంటింటి చెత్త సేకరణ, చెత్త తరలింపు మరియు కాలువలో పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్చరిస్తూ.. ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహన డ్రైవర్ తో కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. టవర్ క్లాక్, కమల నగర్, కోర్ట్ రోడ్, రామ్ నగర్ తదితర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం బళ్ళారి రోడ్డు లోని అన్న



కాంటీన్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతిరోజు నిర్దేశిత సమయంలో ఆహారాన్ని అందించాలని, అల్పాహారం తింటున్న వారితో నేరుగా మాట్లాడి అన్న క్యాంటీన్ నిర్వహకుల సేవలపై ఆరా తీశారు. ప్రజలు అందించే ఆహార విషయంలో స్వచ్ఛత నియమాలు, సమయపాలన కచ్చితంగా పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం క్యాంటీన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని అన్న క్యాంటీన్ నిర్వహకులకు సూచించారు.

## కల్తీ మద్యం తయారీ తాడేపల్లి ప్యాలెస్ వ్యక్తులే

### - ఎమ్మెల్యే సురేంద్రబాబు

**- రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుంది... - జే బ్రాండ్ సృష్టికర్త వైయస్ జగనే?**
**- కల్తీ మద్యానికి రూ.40కోట్ల బేరం గత ప్రభుత్వమే - ఎమ్మెల్యే**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కల్తీ మద్యం తయారీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ వ్యక్తులేనని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆరోపించారు. పట్టణంలోని ప్రజా వేదికలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు నడుస్తుందని, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ పాలకులు కల్తీ మద్యానికి రూ.40 కోట్ల బేరం చేసి ఒప్పందాలు రాసుకున్నారని, జే బ్రాండ్ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు కూటమి ప్రభుత్వం ప్రతి మద్యం బాటిల్ పై క్యూఆర్ కోడ్ ఉంచిందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగా కల్తీ మద్యమమా ప్రభుత్వ మద్యమమని తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అంచలంచగా మద్యపాన నిషేధం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విచ్చలవిడిగా అంచలం చలుగా మద్యం పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల వలన కల్తీ మద్యంతో ప్రజలు కిడ్నీలు పాడై రోగాల బారిన పడ్డారని ఆయన మండిపడ్డారు. ములకల చెరువులో కల్తీ మద్యం తయారు చేస్తున్నారని టిడిపి పై వైఎస్ఆర్సిపి ఆరోపణలు మానుకోవాలన్నారు. కల్తీ మద్యానికి అంబాసిడర్ జోగి రమేష్ కాదా అంటూ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అభివృద్ధి బాటలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని పై అబాండలో వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడి, అడ్డగోలుగా కల్తీ మద్యం తయారుచేసిన వ్యక్తులను త్వరలోనే చట్టపరమైన చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. అనంతరం ప్రజా వేదికలో ఎక్సైజ్ అధికారులతో కలిసి ఏపీ ఎక్సైజ్ సురక్ష వ్యాప్ పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, కంబదూర్ కన్వీనర్ శివన్న, మారేపల్లి మల్లికార్జున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి. విరుపాక్షి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి విరూపాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ప్రభుత్వాలు సోలార్ పేరుతో రైతుల భూములు కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి జిల్లాలో, మండలం కేంద్రంగా ఆదేశాలు ఇవ్వడం రైతులకు తీవ్రమైన అన్యాయానికి గురి



చేయడమేనని, దీంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తు చేశారు. మండలంలో పిల్ల కాలువలు పూర్తిచేసి హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా ఓబులపతి, ప్రధాన కార్యదర్శిగా చాబాల సుధాకర్, కమిటీ సభ్యులుగా చిన్న పెద్దన్న, లక్ష్మయ్య, రంగయ్య, మహబూబ్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నబి రసూల్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో దొంగలు పడ్డారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

జాగ్రత్తలు పాటించకపోతే ఏకంగా వాటిని తస్కరించే దొంగనా కొడుకులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం తారదుతుంటారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులైన సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు కేవలం నామమాత్రపు వ్యవహారంతో ఆసుపత్రిని పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలోనూ ఆర్ ఎం ఓ కార్యాలయంలో భారీ విలువైన టీవీని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లుగా తీవ్ర దుమారం రేపిన దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం దానిపై ఫిర్యాదు కూడా చేయకపోవడంతో ఇంటి దొంగలను ఈశ్వరుడైన పట్టలేడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దల వ్యవహారం సర్వత్ర అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇందులో ప్రధానంగా ఆసుపత్రిలో నిత్యం జరుగుతున్న చోరీల వ్యవహారంలో అసలు నిందితులను ప్రశ్నించడం కాదు కనీసం ఫిర్యాదు కూడా చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సంబంధిత అధికారులు ఉండడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇందులో వారి పాత్ర పై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న దొంగతనాలకు వీరి ప్రత్యేకత ఏమిటనేది ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో నిత్యం జరుగుతున్న దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు పరిస్థితి మరింతగా దిగజారుతోంది. చీకటి సమయాలలో ఇక్కడ అనేక అసాంఘిక కార్యకలాపాలు దర్శనమిస్తున్నాయని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అనంతపురం మూడో పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రనాథ్ యాదవ్!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో కొన్ని నెలల క్రితం మిస్సింగ్ కేసులో, వివాదికు వెళ్ళిన, సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, మూడవ పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు, చేపడతానని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలియజేశారు. అనంతపురం డిఎస్పి గారిని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, వితరణ

- డిస్కవర్ అనంతపురం, ఏజీఎస్ ఫౌండేషన్.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, ఏజి ప్రమీలమ్మలు సహృదయంతో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా స్కూలు పిల్లలకు డిజిటల్ స్లేట్స్, నోట్ బుక్స్,పెన్సిల్స్, హ్యాండ్ వాష్ కిట్స్ ను గురువారం అందజేశారు. జిల్లా ఎస్పీ , పిల్లలతో కాసేపు ముచ్చటించి వారి విద్యాభ్యాసంపై అడిగి తెలుసుకుని నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. డిజిటల్ స్లేట్స్, హ్యాండ్ వాష్ కిట్స్ వల్ల పిల్లలకు ఆరోగ్యం, చదువుపరంగా ఎంతో ఉపయోగపడతాయని... వీటిని అందజేసిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, ఏ జి ప్రమీలమ్మలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ షేక్ ఇలియాస్ బాషా, ఏ.ఆర్. డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ పవన్ కుమార్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్.ఎస్. ఐలు బాబ్జాన్, రమేష్ నాయక్, స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పారిన నీరు ఎవరికి లెక్క!?

▸▸ మొదటి పేజీ తరువాయి

అని లెక్కలు లేకుండా అనధికారికంగా నీరుపారుదల చేశారన్న బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఈ సమావేశం జరిగినప్పటి నుండి లెక్కల్లోకి వస్తాయా? లేదా గతంలో పారినటువంటి నీరు ఏ లెక్కల్లోకి వస్తాయి. అనధికారికంగా పారినటువంటి నీళ్లు కొందరు అధికారులకు కాసుల పంటగా మలుచుకున్నారా? ఈ అనధికారికంగా పారినటువంటి నీళ్లలో అధికారుల వాటా ఎంత అని రైతులు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఇంకా లోతుగా విశ్లేషణ చేస్తే కనేకల్ నుండి హెచ్.ఎల్ ఎంసీ. పారి నిమ్మగళ్ళ వద్ద నుండి ఎంపీఆర్ డ్యామ్. గుంత కల్లు బ్రాంచ్ కెనాల్. ఆలూరు బ్రాంచ్ కెనాల్ గుత్తి బ్రాంచ్ కెనాల్.హెచ్ ఎల్సీ.(లోక్) తాడిపత్రి కెనాల్ కడప జిల్లాలో పులివెందుల కెనాల్. మైలవరం డ్యామ్ ఇతరత్రా ప్రాంతాలకు నీరు ప్రవహించింది అన్నది ఆ శాఖ అధికా రులతో పాటు ఆ నియోజకవర్గ ప్రజాప్రతినిధులందరికీ తెలిసిన విషయమే. అయితే ఆ పారిన నీరులో ఎక్కువగా లబ్ది పొందినది ఎవరు, అసలు నీరు ప్రవహించని నియోజకవర్గాలు ఏవి అన్నది ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్న కమ్యూనిస్టులు, వైకాపా పైనే ఆశలు పెట్టుకున్నారు అన్యాయం అయిపోయిన ఎందరో అన్నదాతలు. నేడు జరిగే సమావేశం ఆధారంగా **మేజర్ న్యూస్** మరో లోతైన కథనాన్ని అన్ని వర్గాలకు తెలిసేలా వివరించే ప్రయత్నం చేస్తుంది.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చాపిరి గ్రామానికి చెందిన రమేష్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకుని, గురువారం అతడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులు 50వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. అలాగే ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే అమిలినేని సూచించారు.

## ఎమ్మెల్యే అమిలినేనిని మర్యాదపూర్వకంగా కలసిన అటవీ శాఖ అధికారి రామచంద్రుడు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అటవీ శాఖ రెంజర్ గా విధులు నిర్వహిస్తున్న రామచంద్రుడు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సర్వీస్ ఇవ్వాలని రెంజర్ కు సూచించారు.

## ఆలమూరు గ్రామంలో ఎస్వి కళాశాల విద్యార్థుల జాతీయ సమైక్య శిబిరం

- పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జాతీయ సేవ పథకంలో భాగంగా నగరంలోని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ సమైక్య శిబిరాన్ని ఆలమూరు గ్రామ సర్పంచ్ జి.సౌమ్య ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆహారం, కుటుంబ సంక్షేమ పోషణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పిఒ లు మాట్లాడుతూ మనం తినే ఆహారం పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందనీ మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, పోటీన్, ఫైబర్, సూక్ష్మపోషకాలు అన్ని ఉండేలా చూసుకోవాలన్నారు. ఇవి వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, రోగాలను తరిమికొట్టేందుకు.. రోగ నిరోధక వ్యవస్థ ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్లపై ఆధారపడి ఉంటుందని ఇవి శరీరానికి పుష్కలంగా అందితేనే రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని వివరించారు. అనంతరం కొత్త బిందెలలో మంచినీటి అందించి గ్రామ విధులలో వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ వేశారు. పాఠశాల ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్.ఎస్. ఎస్ పిఒలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు, కృతిక, నవిత, గౌతమి, గీతాంజలి, షర్మిల, మల్లీశ్వరి నవ్య, ప్రవీణ్, ప్రకాష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మా తాతల భూమిని ఆన్లైన్లో నమోదు..

మా బంధువులు ఫేక్ రిజిస్ట్రేషన్ పత్రాలతో ఇబ్బంది పెడుతున్నారు..

న్యాయం చేయాలని బాధిత రైతులు మొర



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం సర్వేనెంబర్ 133, 164, 165 లో మా తాత కొండప్ప కు చెందిన 13.18 ఎకరాల్లో మా నాన్న నారాయణప్ప రావాల్సిన 1/4 వంతు 3.20 గల భూమిని వంశవృక్షం తో పాటు ఎమ్మార్వో కోర్ట్ ఆర్డర్ కాపీ జత చేసి వజ్రకరూర్ మీసేవ కేంద్రంలో ఆన్లైన్ మోటివేషన్ చేయించుకున్నాననీ బాధిత రైతు నారాయణప్ప కుమారుడు రుషింగప్ప కుటుంబ సభ్యులు గురువారం విలేకరులకు తెలిపి మాట్లాడారు. మా తాత పసునూరి కొండప్ప కు నలుగురు కుమారులు పసులూరు నారాయణప్ప లేట్ పసులూరు లక్ష్మయ్య పసులూరు శ్రీరాములు పసులూరు రామచంద్ర వీరిలో పెద్ద కుమారుడైన మా తండ్రి నారాయణప్ప లకు మా తాత కొండయ్య చెందిన ఆస్తి పై సర్వే నెంబర్లు 13.18 ఎకరాల్లో మాకు రావాల్సిన 3.26 సెంట్లు భూమిని రానివ్వకుండా కాల్ చేయడానికి ఫేక్ రిజిస్ట్రేషన్ పత్రాలు పుట్టించి మమ్మల్ని భయభ్రాంతులకు మా చిన్నాన్న కుమారులైన రమేష్ బాబు, రాకేష్ బాబు, రవికుమార్ కుటుంబ సభ్యులు దౌర్జన్యానికి దాదులకు తెగబడుతూ.. ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 13.13 సెంట్లు భూమిని ఆన్లైన్లో ఎక్కించుకొని మోసం చేశారని మమ్మల్ని బజారుకు ఇడ్చే విధంగా పత్రికల్లో కథనాలు రాయించారని కన్నీరు మున్నీరయ్యారు. మాకు రావాల్సిన 3.20 సెంట్లు భూమిని మాత్రమే మీ సేవ కేంద్రంలో ఆన్లైన్లో మూటివేషన్ చేయించుకున్నామని.. 13.18 సెంట్లు గల భూమిని ఆన్లైన్లో ఎక్కించుకొని ఉంటే ఏ శిక్ష విధించినా అందుకు తలవంచుతామని సవాల్ విసిరారు. మాకు రావాల్సిన భూమిని కాల్ చేయాలన్న కుట్రతో దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్న రమేష్ బాబు, రాకేష్ బాబు, రవికుమార్ లపై కేసు నమోదు చేసి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీకు మొరపెట్టుకున్నారు అలాగే ఆర్డీఓ ఎమ్మార్వో లు పరిశీలించి విచారించి మాకు రావాల్సిన 3.20 భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బాధిత రైతు రుషింగప్ప కుటుంబ సభ్యులు మొరపెట్టుకున్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: మండలంలోని తంబళ్లపల్లి శివారులో అటవీప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను సీఐ యుగంధర్ గురువారం రాత్రి పట్టుకున్నారు. పోలీసుల వివరాల మేరకు... మండలంలోని తంబళ్లపల్లి గ్రామ సమీపాన రేషన్ బియ్యంను అక్రమంగా నిల్వ ఉంచినట్లు సీఐ యుగంధర సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో దాదాపు 103 బియ్యం ప్యాకెట్లు నిల్వ ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన రేషన్ బియ్యం ప్యాకె ట్లును పోలీసు స్టేషన్కు తరలించారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం ప్యాకె ట్లును సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తహసీల్దార్ కంబక్కకు, రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు సీఐ యుగంధర్ తెలిపారు. అక్రమంగా ఎవరైనా రేషన్ బియ్యంను తరలించినా, నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## నేడే బిటిపి డ్యామ్ నుండి నీరు విడుదల

వేదావతి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - తహసిల్దార్ అనిల్ కుమార్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బిటిపి డ్యాం నుండి శుక్రవారం గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్న కారణంగా బెలుగుప్ప మండల పరిధిలోని వేదవతి నది పరివాహక ప్రాంతం కావడంతో వేదావతి నది సమీపముగల రామనేపల్లి, బ్రాహ్మణపల్లి, గుండ్లపల్లి, శ్రీరంగాపురం గ్రామ సమీపంలో నీరు ప్రవహిస్తు న్నందువలన గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే సంబంధిత రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలకు జాగ్రత్తలు తెలిపి, గ్రామాల్లో దండోరా వేయించే విధంగా చర్యలు తీసుకున్నామని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు.

## 30 ఏళ్ల క్రితం గుమస్తా..

▸▸ మొదటి పేజీ తరువాయి

పలు ఫిర్యాదులు వచ్చినా, ఇప్పటివరకు చర్యలు తీసుకోలే దని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "మామూల్ వ్యవస్థ బలంగా ఉందా? లేక కంటిచూపు మూసుకున్నారా?" అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఏజెన్సీ నిర్వాహకుడు "నేనే చట్టం, నేనే శాసనం" అన్నట్లుగా వ్యవహరిస్తూ, ఇతర ఏజెన్సీ యజమానులకు తలనొప్పిగా మారారు. లైసెన్స్ లేని వ్యాపారం, అక్రమ మందుల సరఫరా, ప్రిస్క్రిప్షన్ ఉల్లంఘనలు వంటి అంశాలపై జిల్లా అధికారుల సీరియస్ విచారణ అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనంతపురంలో మందుల నియంత్రణ వ్యవస్థపై ఈ కేసు మళ్లీ ప్రశ్నలు లేవనెత్తింది. ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టిన ఈ మెడికల్ మాఫియాపై అధికారుల దృష్టి ఎప్పుడు పడుతుంది? అన్నది ఇప్పుడు జిల్లాలో పెద్ద చర్చగా మారింది.

# కమీషన్‌కు.. 'లోను' కావలసిందేనా?

- డ్వాక్రా గ్రూపులపై ఆర్పీ సెర్ఫ్ యానిమేటర్ల దోపిడీ
- రుణం పొందాలంటే మామూళ్లు ఇచ్చుకోవాల్సిందే
- ఒక్కో గ్రూపు నుంచి రూ.10 వేల నుండి రూ.15వేలు దండుకుంటున్న వైనం
- పొదుపు రుణాల్లో వాటాకు డిమాండ్

రుణాలు మంజూరు కావాలంటే ముందుగానే కమిషన్ను బంధీ(లోను) కావాల్సిందేనని పొదుపు సంఘాల మహిళలపై ఆర్పీలు సెర్ఫ్ యానిమేటర్లు బెదిరింపులకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతోంది. డ్వాక్రా సంఘాలకు రుణ చెల్లింపులు బాగా ఉండి రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సరే వాటికి మొక్కాలొడుతున్నారన్న విమర్శలు ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా లేకపోలేదు. ముందుగానే కమిషన్ చెల్లిస్తేనే రుణానికి దరఖాస్తు పెడతామని తెగేసి చెబుతున్నారు. ఇలా ప్రతి గ్రూపు రుణం పొందాలంటే దాదాపు రూ. 20 వేలు సమర్పించుకునే పరిస్థితి ఏర్పడడం ఆ డ్వాక్రా మహిళల్లో మింగుడు పడని పరిస్థితి తలెత్తుతోంది.



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్



డ్వాక్రా సంఘం ఫైల్ ఫోటో

### రాబందుల్లా ఆర్పీ, యానిమేటర్లు..

ఉమ్మడి అనంత జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో దాదాపు 78, 665 స్వయం సహాయక బృందాలు (డ్వాక్రా గ్రూపులు) ఉన్నాయి. వీటిల్లో దాదాపు 7 లక్షల 90 వేల దాకా సభ్యులు ఉన్నట్లు శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రూపు నిర్వహణ సభ్యుల సమావేశం కార్యకలాపాల్లో సహాయ సహకారాలు అందించేందుకు పట్టణ ప్రాంతాల్లో రిసోర్స్ పర్సన్లు గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో సెర్ఫ్ యానిమేటర్లను నియమించింది. ఇలా గ్రూపు మహిళలకు సహాయ సహకారాలు అందించడం కోసం ఏర్పాటుచేసిన వ్యవస్థ ఇప్పుడు రాబందుల వ్యవస్థగా మారిపోయింది.

### రుణం పొందాలంటే రూ.10వేలు ఆపై

### చిన్న పనైనా సరే చేయి తడపాల్సిందే..

డ్వాక్రా గ్రూపుల మహిళలను మామూళ్ల గద్దలు వేధించుకు తింటున్నాయి. డ్వాక్రా సంఘాల్లో ఏ చిన్న పని జరగాలన్న చేయి తడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రుణానికి దరఖాస్తు చేసినప్పటి నుండి అది గ్రూపు సభ్యుల చేతికి వచ్చేసరికి మామూళ్ల రూపంలో వేల రూపాయలు సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ఈ పరిస్థితిపై మహిళలు గగ్గోలు పెడుతున్న ఏమాత్రం వేరవకుండా పట్టణాల్లోని మెప్మా రిసోర్స్ పర్సన్లు గ్రామాల్లోని సెర్ఫ్ యానిమోటర్లు అందిన కాటికి పొదుపు మహిళల నుండి దోచేస్తున్నారు.

### ఇచ్చుకోవాల్సిందే..

మహిళల్లో ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వాలు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి వారికి బ్యాంకుల ద్వారా రుణ సహాయం చేస్తోంది. ఏదో ఒక స్వయం ఉపాధి పొందుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఆ రుణాలు ఎంతో తోడ్పడతాయి. రుణం తీరిన వెంటనే మరో మారు రుణం అందించేందుకు బ్యాంకర్లు ఉత్సాహం చూపుతారు. ఇలా నిరంతరం జరిగే ఈ ప్రక్రియను యానిమేటర్లు ఆర్పీలు తమ ఆదాయ వనరుగా సమకూర్చుకుంటున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ప్రతిసారి ఇలా రుణం పొందే సమయంలో ఒక్కో మహిళ నుంచి రూ.1000నుంచి రూ.1500 వరకు లేదంటే గ్రూపు మొత్తంగా రూ.10వేలనుంచి రూ.15 వేల దాకా ఆర్పీలు యానిమేటర్లు వసూలు చేస్తున్నారన్న విమర్శలు పొదుపు సంఘాల ద్వారా తెలుస్తోంది. మహిళలు ఫిర్యాదు చేయకుండా బెదిరింపులకు సైతం దిగుతున్నారు. వీటితోపాటు అత్యవసర సమయంలో పొదుపు డబ్బులు పై తీసుకునే రుణాలు కూడా వీరి మామూళ్ల బాదుడు తప్పడం లేదు. గ్రూపునకు రూ.2వేలనుంచి రూ.5వేల దాకా ఇవ్వకుండా పని మాత్రం జరగడం లేదు. వీటితోపాటు ప్రతినెల నిర్వహించే గుడ్ సమావేశంలోని అంశాలు తీర్మానాలు రాసినందుకు మరో రూ.500 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు. దీంతో డ్వాక్రా మహిళలు లబోదిబోమంటున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

## విశేష అలంకరణలో బుగ్గ రామలింగేశ్వరుడు...!





- 5,116 రుద్రాక్షలతో ప్రత్యేక అలంకరణ
- అంగరంగ వైభవంగా జగుతున్న కార్తీక మాస ఉత్సవాలు
- శివనామస్మరణతో మారుమోగుతున్న శివాలయం
- బుగ్గ రామలింగేశ్వరుని దర్శించుకున్న చైర్మన్ జేసీ

**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో నదీ స్నానం, దీపారాధన భక్తులు పరమ భక్తిగా ఆచరిస్తారు. బుధవారం నుంచి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయం కార్తీకమాసం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రెండవ రోజు తెల్లవారుజామునే అర్చకులు శివపార్వతులకు పంచామృతఅభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వరుని 5,116 రుద్రాక్షలతో ప్రత్యేక పుష్పాలంకరణలో అర్చకులు అలంకరించారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవాలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాకాంతులతో, రకరకాల పూలతో అందంగా దేవాలయ కమిటీ సభ్యులు అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### బుగ్గ రామలింగేశ్వర ని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ

కార్తీకమాసం రెండవ రోజు సందర్భంగా గురువారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బుగ్గ రామలింగేశ్వరుని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులతో కలిసి సాధారణ భక్తుడిలా క్యూలైన్లో వెళ్లారు. అనంతరం భక్తులతో మమేకమై శివాలయంలో కార్తీకమాసం ఉత్సవాలపై భక్తులతో తీశారు. జరగబోయే మొదటి కార్తీక మాసం సోమవారం ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. స్వామివారి ని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు,అర్చకులు శంకరయ్య చర్మ, రవి శర్మ, నందు స్వామి, గిరి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

---



## నిరుపయోగంగా మారిన సామాగ్రి

- కథనం వచ్చినా పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- నిర్లక్ష్యం వీడాలని హితవు
- జిల్లా కేంద్రంలోని సంబంధిత అధికారులు
- వర్షానికి నిరుపయోగంగా మారిన విలువైన సామాగ్రి


సూర్య
15 Oct 2025 - Page 1
నిరుపయోగంగా విలువైన సామగ్రి..
గత ప్రభుత్వ హయాంలో పీహెచ్సీ కేంద్రాలకు చేరిన సామగ్రి.
దీనిపై సర్వత్రా విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించిన విలువైన సామాగ్రి ఆరోగ్య శాఖకు సంబంధించి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగంగా మారింది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి దయనీయంగా తయారైంది. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వాటిని అందించాల్సిన నిబంధనలు ఉండగా వాటిని గుర్తు చప్పుడు కాకుండా ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇలా గాలికి వదిలేసారు. సాధారణంగా సంబంధిత కాంట్రాక్టర్ కేంద్రాలకు వాటిని సరఫరా చేయాల్సిన నిబంధన ఉంది. కానీ సంబంధిత కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇలా గోడౌన్ లాగా తయారు చేశారు. ఈ విషయంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీటికి సంబంధించి ప్రధానంగా ఇలా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ



నిరుపయోగంగా మారాయని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం అందించిన విలువైన సామాగ్రిని ఇలా నిరుపయోగం చేసిన సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో నిర్లక్ష్యపు నీడన జరుగుతున్న ఈ వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలా నిరుపయోగం గా మారిన వాటిని ఉపయోగకరంగా చేసేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు.

## మిత్రుడుకి వీడ్కోలు పలికిన స్నేహితులు



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి డిపో నందు కండక్టరు గా పనిచేయుచున్న ఎం.రామ చంద్ర ఈ నెల ఆఖరు న పదవీ విరమణ చేయనున్నారు. గురువారం కదిరి నుండి అనంతపురం చివరి కండక్టరు డ్యూటి నిర్వర్తించి, డ్యూటి ముగించి చాడు. తన 36 సంవత్సరాల సర్వీసు లో కండక్టరు గా ఎలాంటి రిమార్కులు లేకుండా, ప్రయాణి కులకు మెరుగైన సేవలు అందించి, చివరగా కండక్టర్ గా డ్యూటి దిగు సమ యంలో వాకింగ్ మిత్రులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. యూనిఫారం, క్యాష్ బ్యాగ్, టిం మిషన్ లను చివరగా చూచుకుని, వాటిని శాశ్వతముగా వీడుతు స్నందుకు ఎంతో బాధగా వున్నదని కండక్టరు రామచంద్ర తెలిపారు. మిత్రులు హరిమోహన్, రియాజుల్లా, బైరిశెట్టి, అశ్వర్థమయ్య, శ్రీనివాసులు, ఫయాజ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుండిఉపాధ్యాయులను మినహాయించాలి.. ఎస్ టి యు



**కదిరి, మేజర్ న్యూస్ :** టెట్ రాయకుండా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు టెట్ పరీక్ష తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహా యింపు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్య క్షుడు గజ్జల హరిప్ర సాద్ రెడ్డి , జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జవహర్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ 2010కి ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు సర్వీసులో కొనసా గాలన్న, పదోన్నతులు పొందాలన్నా రెండేళ్ల లోపే టెట్ ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు నిబంధ నతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఐదేళ్ల లోపు సర్వీస్ ఉన్నవారిని మినహా యింపు ఇస్తూ ఐదేళ్ల కు పైబడి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు రెండేళ్లలోపు 'టెట్' రాసి ఉత్తీర్ణులు కావాలని లేకపోతే ఉద్యోగం వదులుకో వడమో స్వచ్ఛంద పదవీ విరమణ చేయడమో చేయాలని సుప్రీం కోర్ట్ తెలిపిన నేపథ్యంలో తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ నియామ కాలప్పుడు లేని నిబంధన ఇప్పుడు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. 20, 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పని చేసి విద్యార్థుల అభ్యు న్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు అనుభవమే గొప్ప అర్హత అని తెలిపారు. వెంటనే ప్రభుత్వాలు చొరవ చూపి ఉపాధ్యా యులను టెట్ నుండి మినహాయించాలని కోరారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వివరంగా ఉందని వెంటనే పని సర్దుబాటు ద్వారా ఉపాధ్యాయులను నియమించాలని, అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయిం చాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిషన్ ను నియమించి, 30 శాతం మధ్యంత ర భృతి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీ ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎన్ వి ఎన్ ప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి నాయక్ ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ల పరిశీలన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యందు సచివాలయ సిబ్బంది ద్వారా ఆధా ర్ కేంద్రాల ఏర్పాటును ఏర్పాటు చేశారు. మండల విద్యాధికారి తిరుపాల్, ఎంపీడీవో రామకృష్ణ లు వాటిని పరిశీలించారు. ఈనెల 30 వరకు విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్, ఆధార్ కార్డులు సవర ణలు తమఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలి పారు. పాఠశాల లోని అందుబాటులోనున్న ఆధార్ సెంటర్ ద్వారా సేవలను పొందవచ్చు నని ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ తిరుపాల్ నాయక్ తెలిపారు. షెడ్యూల్ పరంగా ఈనెల ఆఖరి వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## చేనేత కార్మికులకు మార్జిన్ మనీ విడుదల చేయాలి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు మార్జిన్ మనీ విడుదల చేయాలని గురువారం సోమందేపల్లి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ప్రహ్లాద రావు కి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణ స్వామి మాట్లాడుతూ సోమందేపల్లి లోని చేనేత కార్మికులు వీవర్స్ ముద్ర లోన్ ఒక్కో చేనేత కార్మికుడు50,000 రూపాయలు 2023 వ సంవత్సరంలో తీసుకోవడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటి వరకు నెలవారి కంతులు జమ చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన మార్జిన్ మనీ10,000 రూపాయలు ఇంతవరకు కార్మికుల వారి ఖాతాలకు జమ కావడం లేదు. ఒక నెల కంతు చెల్లించకపోతే ఇంటి వద్దకు వచ్చి నెలవారీ కంతు కట్టాలి అని అడిగే బ్యాంకు సిబ్బంది చేనేత కార్మికులకు రావాల్సిన మార్జిన్ మనీ విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదు. ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు స్పందించి చేనేత కార్మికుల ఖాతాలకు జమ కావాల్సిన మార్జిన్ మనీ జమ అయ్యేలా చేసి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సోమందేపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి నాయకులు దేవాంగ వెంకటేశులు, బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప, సంజీవ,ఎస్ శ్రీరాములు, సాయి నగర్ కాసిం,ప్రభాకర్, సోము, ప్యాదిండి వెంకటేశులు ఉన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ వై.వి. కౌసల్య అధ్యక్షత ఎంపీడీవో రామానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ శాఖాధికారులు తమ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, అమలు జరుగుతున్న ప్రణాళికల వివరాలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా బాలసముద్రం ఎంపీటీసీ అమర్ కార్తికేయ తన గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు గోవిందువారి పల్లె, సీబీఎన్ కాలనీ వాసులకు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టాయిలెట్ల లభ్యతను మెరుగుపరచడం, వారపు సంతలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బంది ఏర్పాటు. జలకళ పథకం కింద గత ప్రభుత్వంలో వేసిన బోర్ల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిఎ సభ్యత్వ నమోదు



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ అధికారి లలితమ్మ చేతుల మీదుగా గురువారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టిపిఎ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. తనకల్లు, నల్లగుట్లపల్లి, బొంతలపల్లి, చీకటి మానిపల్లి, మార్పుడి వాండ్లపల్లి, ముత్యాల వాండ్లపల్లి స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులతో సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు కార్యదర్శి పి.శివశంకర్ మాట్లాడుతూ సకాలంలో పిఆర్సి, డి.ఎ, అరియర్స్, సరెండర్ లీవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డి.ఎ పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ క్రాంతి కుమార్ ను సన్మానించిన కూటమి నాయకులు




**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కుమార్ ను గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఎస్ ఐ ను మండల కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ ని దుశ్శాలువతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు దోనికొండ ఆనంద్, అక్రమ్ బాషా, సూర్యశేఖర్ రెడ్డి బుసనగారి, బోర్ వెల్స్ రవి, నాగరాజు, బాబ్జీన్, యూనిస్, రియాజ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిజి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిజి ప్రాజెక్టులో గురు వారం కదిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జలహారతి పూజలు నిర్వహించి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మం డలంలోని రైతులకు ఈ ప్రాజెక్టు ప్రాణాధా రం అని, దీని ద్వారా సాగునీరు, తాగునీరు సమృద్ధిగా అందుతా యని పేర్కొన్నారు. సిజి ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పుష్కలంగా లభించి, పంటల విస్తీర్ణం పెరిగి, రైతుల ఆదాయ స్థాయి మెరుగుపడు తుందని తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి దిశగా మండలం ముంద డుగు వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, పెద్దకడపల వారి పల్లి సొసైటీ అధ్యక్షుడు రాజారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, తెలుగు యువత మండలా ధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ, మండల క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, మాజీ జెడ్పీటీసీ రవీంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణయ్య, ఉత్తన్న నాయక్, వెంకట నారాయణ, కృష్ణా నాయక్, పకీర్ సాబ్, చిన్నప్ప, ఓబు లేసు లతోపాటు నాయకులు కార్య కర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తలుపుల వైసీపీ మండల కన్వీనర్ గా డీకే బాబు (కృష్ణారెడ్డి) నియామకం



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండలం వైఎస్ఆర్సిపి నూతన మండల కన్వీనర్ గా డీకే బాబు (కృష్ణా రెడ్డి)ని వైయ స్సార్సీపి కదిరి నియో జకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బుల్ అహ్మద్ నియామిం చడం జరిగింది. కాగా తలుపుల మండలంలో మంచి పట్టున్న నాయకుడు, వైయస్సార్సిపి తలుపుల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ నాయకులుగా కొనసాగుతున్నారు. కృష్ణారెడ్డిని మండల కన్వీనర్ గా నియామిం చడంతో మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం అవు తుందని పలువురు నాయకులు చర్చించు కుంటున్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే వ్యక్తిగా.. మండలంలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునే నాయకుడిగా ఇప్పటికే పేరు ప్రఖ్యాంతులు గడించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్సీపీని ముందుండి నడిపించే సత్తా ఉన్న నాయకుడు అంటూ ఆయన అనుచరులు చెబుతున్నారు. తనపై నమ్మకం ఉంచి తనను మండల కన్వీనర్ గా నియమించిన బిఎస్ మక్బుల్ అహ్మద్, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# కందిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు

**-పుట్టపర్తి ఏరువాక కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రామసుబ్బయ్య**



ధర్మవరంరూరల్, మేజర్ న్యూస్:కందిపంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చుని పుట్టపర్తి ఏరువాక కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రామసుబ్బయ్య రైతులకు సూచించారు. గురువారం మండలంలోని చిగిచెర్ల గ్రామసమీపంలో కందిపొలాలను ఏడీఏ లక్ష్మానాయక్ తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం కంది సాకీయదశ పూత, మరియు కాయఅభివృద్ధి దశలో ఉన్నట్లు గుర్తించారు. జూన్, జూలైమాసంలో విత్తనసాగుచేసిన పంట మొగ్గదశ నుంచి కాయదశకు చేరుకుందని ఈ సమయం లో వేపనూనె 5.0మిల్లీమీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పూతదశలో ఉన్న వాటికి క్లోరోపైరిపాస్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కాయదశలో అయితే క్వినాల్పాసు 2.0మిల్లీమీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కాయదశలో అయితే క్వినాల్పాస్ను 2.0 మిల్లీమీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కం దికి తెగుళ్లు వ్యాపిస్తే వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించి సకాలంలో మందులు పిచికారి చేసుకు 0టే అధిక దిగుబడులు సాధించవచ్చుని తెలిపారు. అదేవిధంగా ఏడీఏ మాట్లాడుతూ ఈనెలఖారువరకు ఈ పంట నమోదుకు అవకాశం ఉందని, కావున ఇంకా క్రాప్ బుకింగ్ చేయించుకోని రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఓ ముస్తఫా, గ్రామరైతులు, ఓబిరెడ్డి , రైతు సేవా కేంద్ర సిబ్బంది శిరీష ,,మీనా పాల్గొన్నారు.

# జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉర్దూ ఉత్సవాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జడ్పి ఊర్దు ఉన్నత పాఠశాలలో ఘనంగా ఊర్దు ఉత్సవాలు గత రెండు రోజుల నుంచి నిర్వహించడం జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఉర్దూ అకాడమిక్ మనిటర్ ఆఫీసర్ అయిన శ్రీ అబ్దుల్ మాలిక్ ముఖ్య అతిథిగా హాజరై చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువు లేకపోతే జీవితం శూన్యమని చదివే జీవితమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూట స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ అయినా ఫైరోజ్ అహ్మద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఇందులో ఉర్దూ భాషా ప్రాముఖ్యత మరియు మహమ్మద్ ప్రవక్త గొప్పతనం మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనాన్ని పిల్లలతో సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. ఎస్సే రైటింగ్ మరియు, క్విజ్ క్విజ్ మరియు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉర్దూ హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ బహుమతులను ఎమ్మెస్ ట్రేడర్స్ అధినేత అయినటువంటి మహబూబ్ బాషా తరఫున బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎంసి కమిటీ చైర్మన్ అయినా అయిషా, మైనారిటీ నాయకులైన అజమతుల్లా, షఫీ ఉల్లా మౌలానా, టీచర్లైన ప్రతిభా భారతి, మ సివుల్లా, ఆరిఫ్ అలీ, యాకుబ్, సుగుణమ్మ రుబీనా, మరియు పిడి రవీంద్ర నాయక్, సుగుణమ్మ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అయినటువంటి నజరుల్లా, పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# 20 రోజుల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పై రాకపోకలు ప్రారంభిస్తాం

**-రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన సునీత**
**-ప్రకాష్ రెడ్డికి దోచుకునే దానిమీద ఉన్న శ్రద్ధ..**
**ప్రజల సమస్యల మీద లేదు**



**రాప్తాడు మేజర్ న్యూస్:**గత 8ఏళ్లుగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద.. 20 రోజుల్లో రాకపోకలు ప్రారంభిస్తామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గురువారం జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులతో కలిసి ఆమె రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ప్రస్తుతం పనులు ఎంతవరకు వచ్చాయి.. ఎప్పటిలోగా రాకపోకలు ప్రారంభిస్తారన్న అంశాల గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ 2017లో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ బ్రిడ్జి మంజూరైందన్నారు. మొత్తం 74 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసినట్లు చెప్పారు. అయితే పాత కాంట్రాక్టర్ 49 కోట్ల రూపాయల వరకు పనులు చేసి ఆ తర్వాత ఆలస్యం చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో దీని గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రకాష్ రెడ్డికి ప్రజల సొమ్ము దోచుకునే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు పరిష్కరించడం మీద లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత స్థాయిలో దీని గురించి అనేకసార్లు మాట్లాడి తిరిగి పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని..2026 మే నెలలోపు ఈ పనులు పూర్తిస్థాయిలో జరుగుతాయన్నారు. అయితే మరో 20 రోజుల్లో ఈ బ్రిడ్జి మీదుగా రాకపోకలు కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి , మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు , సొసైటీ చైర్మన్ మరోరు గోపాల ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట , తెదేపా నాయకులు గంగలకుంట రమణ , మాజీ కన్వీనర్ నారాయణస్వామి , సాకే నారాయణస్వామి , విశ్వనాథ్ రెడ్డి , ఇంద్ర , కొండప్ప, సోమర నారాయణస్వామి , కేశవ , శివ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేటి కంప్యూటర్ కాలంలో నిరక్షరాస్యతను పూర్తిగా పారదోలుదాం

**వయోజనవిద్య జిల్లా అధికారి రవి**

కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రస్తుత కంప్యూటర్ కాలంలో నిరక్షరాస్యతను పూర్తిగా పారదోలి 100% అక్షరాస్యత సాధిద్దామని వయోజన విద్య జిల్లా అధికారి రవి తెలిపారు. మండల కేంద్రమైన కుందుర్పిలో వెలుగు కార్యాలయంలో వెలుగు ఏపీఎం సర్దానప్ప అధ్యక్షతన వయోజన విద్యపై మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ కుందుర్పి మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత విషయంలో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. . జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండలాల్లోనూ మహిళా సంఘాల సభ్యులు, మహిళా సంఘాల లీడర్లు ద్వారా వయోజన విద్యపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛందంగా వయోజన విద్య ద్వారా విద్యను బోధించే వాలంటీర్లకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, మండలంలోని మహిళ సంఘాల సభ్యులు, సంఘాల లీడర్లు పాల్గొన్నారు.




మహిళలు దాదాపుగా దాదాపుగా 90శాతం మంది సంఘాలలో సభ్యులుగా ఉంటారు. కావున సంఘ సభ్యుల ద్వారా అయితే మనము అక్షరాస్యత నూరు శాతం చేయడానికి సులభతరం అవుతుందని డి ఆర్ డి ఎ వెలుగు సిబ్బంది ద్వారా చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అక్షరాస్యత కోఆర్డినేటర్ రవి, ఎంఈవోలు, సంఘ సభ్యులు, సీసీలు, హాజరు కావడం జరిగింది.

# శ్రీ కాట కోటేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**- 9,07,663 ఆదాయం**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని చిల్లావారిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కాట కోటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ రోజు హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు లో మొత్తం రూ. 9,07,663/– రూపాయలు వచ్చినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్యామ్‌రావు , ఎస్సై కృష్ణవేణి , దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, దేవస్థానం ఈవో బి.ఆర్. వెంకటేశులు, అలాగే చిల్లవారిపల్లి , చిల్లకొండయ్యపల్లి గ్రామ ప్రజలు , మండల నాయకులు తెదేపా మండల కన్వీనర్ కుచి రామోహన్ , ముంటి మడుగు హర్ష వర్ధన్ , రాజశేఖర్ , నిడిగల్లు భూషణ్, అల్లే పక్కిరారెడ్డి ,భాస్కర్ గౌడ్ , భక్తాదులు పాల్గొని లెక్కింపును పూర్తి చేశారు.

.

# వరిపొలాల్లోకి కాలువ నీరు

**-ఇబ్బందులు పడుతున్న చిన్నూరు బత్తలపల్లి రైతులు**



**ధర్మవరంరూరల్, మేజర్ న్యూస్:** మండ లంలోని చిన్నూరుబత్తలపల్లి గ్రామ వరిపొలాల్లోకి రావులచెరువుకు వెళ్లే కాలువనీరు పొలాల్లో వెళుతుండటంతో సాగురైతులు ఇబ్బందులు పడుతున్నారు. రావులచెరువుకు ధర్మవరం చెరువు నుంచి నీరు విడుదల చేశారు. అయితే చెరువుకు వెళ్లే కాలువ గడ్డితో కుంచించిపోవడంతో కాలువలో నీరు సరిగ్గా వెళ్లక చిన్నూరుబత్తలపల్లి రైతుల వరిపొలాల్లోకి వెళ్లాయి. దీంతో పంట దిగుబడి సమయంలో నీరంతా చేరుకోవడంతో పంటంతా దెబ్బతింటుందని వరిపొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పూడికపోయిన మట్టిని తీసివేస్తే సజావుగా నీరు వెళ్లుతుందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని చిన్నూరుబత్తలపల్లికి చెందిన సాగురైతులు కోరుతున్నారు.

# రామగిరి సింగల్ విండో డైరెక్టర్ గా నాగరాజు..



రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి సింగల్ విండో డైరెక్టర్ గా వై నాగరాజు ను ఎంపిక చేశారు. తన ఎంపిక పట్ల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ , తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ నూతన సింగిల్ విండో డైరెక్టర్ గా నియమితులైన వై నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ

**మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి,**
**ఎంపీడీవో కమలా బాయి చేతుల మీదుగా పంపిణీ**



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ సమకూర్చిన డైరీల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మండల ఎంపీడీవో కమలా బాయిలు తెలిపారు. ఈ సందర్భంగా పాల సముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి 8, 9, 10వ తరగతి తరగతుల విద్యార్థులకు ఉచితంగా కూటమి నాయకులు అధికారులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మాజీ సర్పంచ్ నరేష్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, ఎంఈఓ జాన్ రెడ్డప్ప, స్థానిక నాయకులు మనోహర్, హరీష్ రెడ్డి, మూర్తి, కట్టుబడి అంజి, ఆదినారాయణ, సుబహన్, శంకర్, ఉపాధ్యాయ సిబ్బంది అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో కాంస్య పతకం సాధించిన రూపా రాజా



**ధర్మవరం రూరల్,మేజర్ న్యూస్** నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పి సీ ఎంఆర్ పాఠశాల విద్యార్థి అరుణ్ కుమార్ రెడ్డి విజయవాడ నున్నలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19 రెజ్లింగ్ చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో( రెజ్లింగ్ ) కాంస్య పతకం సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ...... జిల్లాస్థాయి కుస్తీ పోటీలలో రాణించి, రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికై రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించిన అరుణ్ కుమార్ రెడ్డి ప్రతిభను కొనియాడారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో రాణించి కాంస్య పతకం సాధించడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# అగళిలో వివిధ అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు మంజూరు



**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలానికి మడకశిర శాసనసభ్యులు టీ టీ డి పాలకమండలి సభ్యులు ఎమ్ ఎస్ రాజు ,రాష్ట్ర టీ డి పి ఉపాధ్యక్షులు,మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి లు వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కరి దాసనపల్లి నుంచి మధుడి మెయిన్ రోడ్డు రావు డి ఆంజనేయస్వామి దేవస్థానం బీటీ రోడ్డు పనులకు రూ. 1.50 కోట్లు, రామనపల్లి నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం బీటి రోడ్డుకు ఒక కోటి రూపాయలు, అగళి బీసీ బాలుర హాస్టల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, మదూడి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 30 లక్షలు నిధులు మంజూరు పై రామనపల్లి గ్రామస్థులు కృష్ణప్ప, కాంతారాజు, వాసుదేవ, చలపతి, ప్రకాష్, రామకృష్ణప్ప లు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.. రామనపల్లి గ్రామంలో సిరా టూ కోడికొండ హైవే నుంచి రామనపల్లి బైలాంజనేయ దేవస్థానం వరకు రోడ్డు లేక గ్రామస్థులు, భక్తులు పలు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటం తో ఈ విషయాన్నీ గ్రామస్థులు శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు తిప్పేస్వామి ల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 10లక్షల రూ. విడుదల చేసి కొంతవరకు సీ సీ రోడ్ నిర్మించారు. ఈ రోడ్డును బైలాంజనేయ స్వామి టెంపుల్ వరకు పొడిగించాలని గ్రామస్థులు కోరగా స్పందించిన శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు ఈ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసారు. ఈ నిధులతో రామనపల్లి నుంచి బైలాంజనేయ స్వామి టెంపుల్ వరకు తారు రోడ్ ను ఏర్పాటు చేస్తారు.ఈ సందర్భంగా రామనహళ్లి గ్రామస్తులు శాసనమండలి సభ్యులను కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.ఈ నిధులు విడుదలకు సహకరించిన జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.



## ఆధార్ సెంటర్ ను సందర్శించిన ఎంపీడీవో నసీమా

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల నందు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో నసిమా సందర్శించారు. ఆధార్ అప్డేట్ ప్రక్రియ ను ఎంపిడిఓ తనిఖీ చేసారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకుండా వస్తున్నారని అలాంటి వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బం దికి హెచ్చరించారు. సచివాలయ సిబ్బం దికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ నెల 30వ తేదీ వరకు ఆధార్ అప్డేట్ చేయించుకోవచ్చని మండల ప్రజలకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఇబ్బందితో ఎంపీడీవో సమావేశం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లతో గురు వారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీడీవో జి. శ్రీనివాసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లా డుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఉపాధి హామీ పనులు కూలీలకు విరివిగా కనిపించాలని, అలాగే ప్రతి జాబ్ కార్డ్ కలిగిన వారు ఈ కేవైసీ చేయించుకునేలా అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రఘునాథరెడ్డి, ఈసీ శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నవంబర్ 5 తేదీ లోగా సర్వే చేయించుకోవాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద సొంత స్థలం కలిగిన వారు సొంతింటి నిర్మాణం కోసం సచివాలయ సిబ్బంది ద్వారా నవంబర్ 5వ తేదీ లోగా సర్వే చేయించుకోవాలని మండల హౌసింగ్ ఏఈ జస్వంత్, ఎంపీడీవో శ్రీనివాసులు తెలి పారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 22న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ జస్వంత్ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెం ట్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. మండలంలోని ఇల్లు లేని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకునేలా అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ఈ సర్వేకు నియమించిన సిబ్బంది ఇంటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులు యాప్ ద్వారా గుర్తించి నమోదు చేయాలన్నారు. అలాగే గ్రామాల్లోని ప్రజాప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియ జేయాలని వారి సహకారం సైతం తీసుకోవాలని పేర్కొన్నారు.

## అగళిలో నూతన ట్రైనీ ఎస్సై ప్రదీప్ రాజు పదవి బాధ్యతలు



**అగళి మేజర్ న్యూస్ :** సబ్ ఇన్స్పెక్టర్ టీ.ప్రదీప్ రాజ్ అగళి పోలీస్ స్టేషన్ లో కొత్తగా విధుల్లో చేరారు. పీటీసీ అనంతపురం లో 12 నెలల బేసిక్ శిక్షణ పూర్తి చేసిన అనంతరం , 2 నెలలు కఠినమైన గ్రే హౌండ్స్ శిక్షణను విశాఖపట్నంలో పొందిన సబ్ ఇన్స్పెక్టర్ టీ.ప్రదీప్ రాజ్, ఆమడగూరు పోలీస్ స్టేషన్ లో 3 నెలల ప్రాక్టికల్ శిక్షణ పూర్తి చేసుకున్నారు.అధికారికంగా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అగళి స్టేషనుకి రిపోర్ట్ చేసుకున్నారు. అమడగురు మండలంలో జూదంపై కఠిన చర్యలు చేపట్టారు. ముందుగా పంచాయతీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా అగళి పోలీస్ స్టేషన్ కి పంపడం జరిగింది.సబ్ ఇన్స్పెక్టర్ టీ.ప్రదీప్ రాజ్ స్వంత ఊరు కార్వేటి నగరం మండలం, చిత్తూరు జిల్లా నుంచి వచ్చారు. ఆయన పోలీస్ విభాగంలో సేవలు అందిస్తూ, స్థానిక ప్రాంతాల్లో సురక్షిత మరియు న్యాయ పరమైన వాతావరణం కల్పించడానికి కృషి చేస్తా అన్నారు. ప్రజలకి ఎల్లపుడూ అందుబాటులో ఉంటా అని చెప్పుకొచ్చారు.

## 1వ తేదీ నుంచి డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభం



**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేయడంతో నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేయడం శుభ పరిణామన్నారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమావేశం లో. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి చెప్పారన్నారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలపడంతో నియోజకవర్గ ప్రజల తరపున ఆయనకు జనసైనికులు వెంకటేష్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సకాలంలో జీతాలు చెల్లించండి.. సాంకేతిక సహాయకులు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని సాంకేతిక సహాయకులు అధికారులకు విన్నవించారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నందు పనిచేస్తున్న సాంకేతిక సహాయకులకు సక్రమంగా జీతాలు అందడం లేదంటూ గురువారం డ్వామా ఇన్చార్జి పిడి శ్రీలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సాంకేతిక సహాయకులు మాట్లాడుతూ జిల్లాలోని కొంతమంది సాంకేతిక సహాయకులకు గత నాలుగు నెలల నుంచి జీతాలు అందడం లేదని, కొందరికి సెప్టెంబర్ నుంచి జీతాలు పడడం లేదని వాపోయారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తాము పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతి పనిని అందరిని కోఆర్డినేషన్ చేసుకొని విధి నిర్వహణలో మా పనులు చేస్తున్నప్పటికీ, మాలో కొందరికి సకాలంలో జీతాలు అందడం లేదని ఎందుకు ఇలా జరుగుతుందో తెలియడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తమపై చిన్న చూపు చూడడం ఆందోళనకరంగా ఉందని, జీతాలు సక్రమంగా రాకపోవడంతో కుటుంబ నిర్వహణ కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే డిపార్ట్మెంట్ నందు పనిచేయుచున్న ఉపాధి హామీ సిబ్బంది లో ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా జీతభత్యాలు అందుతున్నాయని, కొందరిపై నిర్లక్ష్యం చూపుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.



## అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర, మేజర్ న్యూస్:** ఇదే నెల 27వ తేదీ సోమవారం పట్టణ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా పార్టీ కార్యాలయం లో ఆయన నాయకులు కార్యకర్తలతో సమావేశమై అనంతరం విగ్రహాల ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు, ఎమ్మెల్యే లు హాజరైవుతారన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కౌన్సిలర్లు, కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 3 కోట్ల రూపాయల బీటీ రోడ్లు మంజూరు

### మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 23:** మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో, అమరాపురం మండలంలోని మూడు గ్రామ పంచాయతీలకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా బీటి రోడ్లు నిర్మాణమునకు గాను 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు అమరాపురం మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమరాపురం మెయిన్ రోడ్డు నుండి చిత్రాలింగేశ్వర దేవాలయం వరకు (మద్దనకుంట సమీపంలో), హేమావతి హెూస ట్టి మెయిన్ రోడ్డు నుంచి కొర్రేవు కర్ణాటక బార్డర్ వరకు వయా శ్రీ రంగనాథ స్వామి దేవాలయం వరకు , అలానే కెంకెర నుండి నిద్ర గట్ట వరకు రోడ్లు మంజూరైనట్లు ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రోడ్లు మంజూరైనందుకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు కి,మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆయా గ్రామస్తుల తరపున మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోరెక్స్-స్పాస్మో మత్తులో యువత!!

**-భవిష్యత్తు చీకట్లోకి!!**
**అనంతపురంలో డ్రగ్ మాఫియా అల్లర్లు!!**
**బెంగళూరు నుంచి రోజువారీ అక్రమ రవాణా!!**
**డ్రగ్ ఇన్స్పెక్టర్ విఫలం, లక్షల రూపాయల**
**వ్యాపారంతో యువత బంగారు భవిష్యత్తు నాశనం!!**







**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరం ఇప్పుడు మత్తు మాఫియాలకు అడ్డాగా మారిపోయింది.నిషేధిత మందులు కోరెక్స్, స్పాస్మో పేరుతో అమ్మకాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.డ్రగ్స్ పై గట్టి నియంత్రణ ఉండాల్సిన చోట, డ్రగ్ ఇన్స్పెక్టర్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బెంగళూరు నుంచి ప్రతిరోజూ లారీలు, ప్రైవేట్ వాహనాల ద్వారా ఈ నిషేధిత టాబ్లెట్లు అనంతపురానికి చేరుతున్నాయన్న సమాచారం విశ్వసనీయ వర్గాల ద్వారా వెలుగులోకి వచ్చింది.

ఇవి సాధారణంగా మెడికల్ షాపుల ద్వారా, గుట్టుచప్పుడు కాకుండా ఏజెంట్ల చేతులు మారుతున్నాయి.ఈ మందులను కలిపి మత్తు మందులుగా వాడుతున్న విద్యార్థులు, యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఈ వ్యాపారం లక్షల రూపాయల లాభాలతో పగలు రాత్రి కొనసాగుతోంది.మద్యం మత్తు, డ్రగ్ మత్తులో యువత ఏం చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి.గొలుసు దొంగతనాలు, ఇళ్ల చోరీలు, రోడ్డు గొడవలు, పబ్లిక్ ప్రదేశాల్లో హింసాత్మక ఘటనలు పెరుగుతూ సమాజాన్ని కుదిపేస్తున్నాయి.పోలీసులు కొంతమంది విద్యార్థులను పట్టుకున్నప్పటికీ, మూల వ్యాపారులను పట్టుకోవడంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం చేతులెత్తేసినట్టే ఉంది.అనంతపురంలో విద్యార్థులు, యువత మత్తులో కూరుకుపోతుండటంతో తల్లిదండ్రులు ఆందోళనలో మునిగిపోయారు.

# అమ్మకానికి పసికందు..

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం**
**ఆలస్యంగా వెలుగు చూసిన వైనం**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**
**ఆసుపత్రిలో వ్యవహారం పై సర్వత్ర విమర్శలు**

**అనంతపురం, మేజర్ న్యూస్,** మానవత్వానికి విలువలు తగ్గిపోయాయి.... అమ్మతనం అమ్మకానికి వచ్చింది.... నిత్యం రద్దీగా ఉండే అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం జరిగిన హృదయ విధారకమైన ఘటన సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అప్పుడే పుట్టిన చిన్నారిని ఓ అభాగ్యురాలు అమ్మకానికి పెట్టిన దయనీయమైన పరిస్థితి ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సందర్శకుల వసతి కేంద్రంలో ఉంటూ వికలాంగురాలైన అవివాహిత గత కొన్ని నెలల నుంచి ఇక్కడే జీవనం సాగిస్తుంది. అయితే ఆమె బుధవారం బాలుడికి జన్మనిచ్చింది. పుట్టిన గంట తరువాతనే ఆమె ఆ చిన్నారిని అమ్మకానికి పెట్టిన వైనం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఏకంగా తాను నిత్యం ఉండే సందర్శకుల వసతి కేంద్రంలోని సంబంధిత అక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్న వారిని పావులుగా చేసి వారితో బేరం కుదుర్చుకుంది. ఏకంగా బాలుడు ఉన్నాడని రెండు లక్షల రూపాయల అందించి తీసుకువెళ్లాలని వారితో హితవు పలికింది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున దీనిపై చర్చ కొనసాగిన నేపథ్యంలో... అక్కడ ఉన్న వారు ఆమె తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో సాయంత్రం తిరిగి తనకు తన బిడ్డ కావాలని అక్కడ ఉన్న వారితో చెప్పింది..




ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం జరుగుతున్న వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మానవత్వం మంటగలిసే అనేక వ్యవహారాలు ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న ఆసుపత్రికి సంబంధించిన సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు తమ కార్యాలయాలను సైతం వదలకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. వారు కార్యాలయాలు వదలకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారి పోయిందంటూ విమర్శిస్తున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారాలలో కనీసం చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మరింతగా దిగజారింది. ఆసుపత్రి వ్యవహారం పై నిత్యం విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారం చలాయించేందుకు మాత్రమే ఆసుపత్రి పెద్దలుగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం విమర్శనాత్మక వ్యవహారాలు కొనసాగుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీరికి వారితో ఉన్న సఖ్యత కారణంగానే ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు దృష్టి సారించండి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఫిర్యాదు దారుల పట్ల చొరవ చూపుతూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. జిల్లాలోని గోరంట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ తీశారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ తో శాంతిభద్రతలు రోడ్డు ప్రమాదాలు పెండింగ్ కేసులు ప్రస్తుతం వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జప్తు చేసిన వాహనాలను వాటి రికార్డులను తెప్పించి కోర్టుకు సరెండర్ చేసి వేగవంతంగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. దొంగతనాలు ట్రాఫిక్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని సూచనలు చేశారు. అదేవిధంగా బస్టాండ్ సర్కిల్లో స్వయంగా ఎస్పి సతీష్ కుమార్ ట్రాఫిక్ నియంత్రణపై సీఐ బోయ శేఖర్ మరియు ఎస్ఐ రామచంద్ర, ఉమాదేవిలకు సిబ్బందికి సూచనలు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో మట్కా, జూదం, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉదయం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని కలసి వారి సమస్యలను విన్నవించారు.. అందులో ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ లకు స్వంత ఇంటి స్థలం, పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, కళ్యాణదుర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, అలాగే రిటైర్ అయిన జర్నలిస్టులకు పింఛన్ వర్తింపజేయాలనీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తప్పకుండా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటిని తప్పకుండా జరిగేలా చూస్తానని హామీ ఇచ్చి సాయంత్రానికే జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ని వారి కార్యాలయంలో కలసి జర్నలిస్టుల సమస్యలను తెలిపారు..తప్పకుండా జర్నలిస్టులకు ఇంటి స్థలం, పక్కా ఇళ్ల నిర్మాణం, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సీనియర్ జర్నలిస్ట్ లింగప్రసాద్ కు ఫోన్ చేసి కలెక్టర్‌తో మాట్లాడించడం జరిగింది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రకృతి సేద్యంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి జిల్లాలో భూమాత రక్షణ మరియు ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో భూమాత రక్షణ కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకము (PMDDKY) అమలుపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశము జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం విభాగాన్ని కూడా కమిటీలో చేర్చి ప్రకృతి సేద్యం పద్ధతులను రైతులకు వివరించే ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. జిల్లా పరిషత్, జిల్లా సహకార, పోలీసు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రణాళిక ద్వారా కార్యాచరణను అమలు పరచాలన్నారు.రాష్ట్ర సరిహద్దులలో నిఘా పెంచుతూ ఎరువుల అక్రమ రవాణ జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకము అమలుపై సంబందిత శాఖల వారు గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలలో పథకం అమలుపై 5 సంవత్సరాలకు గాను ముదస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు. పంటల వారిగా ఎరువుల మోతాదును సూచించి రైతులతో అమలు చేసే విధంగా చూడాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తను ఆదేశించారు. జిల్లాలో ఎరువులు వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎరువుల కంపెనీ ప్రతినిధులు ఎరువుల లావాదేవీలు క్రమం తప్పకుండా రోజువారీగా ఆన్లైన్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ డివిజన్ మరియు గ్రామస్థాయిలో వీలైనంత త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులనుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకొని వెంటనే చర్యలు చేపడతామని కలెక్టరుకు వివరించారు. సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పోలీసు, సహకార కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పైపులు వేస్తే డ్రైనేజీ నీరు ఎలా ప్రవహిస్తుంది..

## అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు...



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి పురపాలక సంఘం పరిధిలోని మందిరం గేటు వద్ద నుంచి చిత్రావతి బ్రిడ్జి వరకు పెద్ద ఎత్తున భూగర్భ డ్రైనేజీ పైపుల ద్వారా మురికి నీరు ప్రవహిస్తుందని, నూతనంగా వేసిన చిన్న పైపుల ద్వారా డ్రైనేజీ నీరు ఎలా ముందుకు వెళుతుందని కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు. గురువారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ సూర్యనారాయణ మాట్లాడుతూ చిత్రావతి బ్రిడ్జి నుంచి డ్రైనేజీ ప్లాంట్ వరకు నూతనంగా అండర్ డ్రైనేజీ పైపులు వేస్తున్నారని, 150 ఎంఎం పైపులు వేయడం వల్ల వందల గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు ఈ పైపులు గుండా ఎలా వెళుతుందని ప్రశ్నించారు. అధికారులు కనీసం ఆలోచించకుండా 150 ఎంఎం పైపులు ఏర్పాటు చేస్తున్నారని, పెద్ద ఎత్తున డ్రైనేజీ నీరు పైపుల గుండా ప్రవహిస్తే ముందుకు ఎలా వెళ్తుందని, ఈ విషయంలో మీరు ఎందుకు ఆలోచించడం లేదని అధికారులను ప్రశ్నించారు. కొందరి స్వార్థం కోసం ఇలా చిన్న పైపులను ఏర్పాటు చేయడం వల్ల డ్రైనేజీ నీరు ప్లాంటుకు ఎలా చేరుతుందని ప్రశ్నిస్తూ, ఇప్పటికైనా అధికారులు ఆ ప్రాంతంలో పర్యటించి పుట్టపర్తి పట్టణ ప్రజలకు తగ్గట్టుగా పైపులు వేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి, సాహెబ్ చెరువుల వేలం ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి ముగిసినప్పటికీ ఎందుకు వేలాలు వేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వేలం నిర్వహించకుండా గతంలో వేలం పాడిన వారిని ఎలా కొనసాగిస్తారని, దీనివల్ల మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతుందన్నారు. అధికారులు గత 7 నెలల రుసుమును గుత్తేదారుల నుంచి వసూలు చేయాలన్నారు. హిందూ స్మశాన వాటిక ముందు కల రహదారిపై నిత్యం చెత్తాచెదారం పెద్ద ఎత్తున నిల్వ అవుతుండడంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోందని, ఈ ప్రాంతంలో నిత్యం పందులు సంచరిస్తూ దోమల వ్యాప్తి పెరుగుతుందని, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కాలువపై మూతలు వేసి పరిశుభ్రత పాటించాలని పలువురు కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో వీధి దీపాలు వెలగకపోవడంతో నిత్యం అంధకారంలో ఉంటున్నామని, గత ఆరు నెలల నుంచి ప్రతి సమావేశంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెస్తున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశంలో అధికారులు వెంటనే పనులు చేయిస్తామని మాటలు చెబుతున్నారే తప్ప పనులు చేసింది ఏమీ లేదని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పరిశుభ్రత అంశంలో అధికారులు దృష్టి సారించి, భక్తుల నుంచి విమర్శలు రాకుండా చూడాలని కౌన్సిలర్లు కోరారు. శత జయంతి వేడుకలు మరో 20 రోజులలో ప్రారంభం కానుండగా ఇప్పటివరకు పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాలలో రహదారులపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చడం లేదని, ఇక రహదారుల పునరుద్ధరణ ఎప్పుడు చేపడతారని ప్రశ్నించారు.



## క్యాట్ మొదటి లెవెల్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 16వ తేదీన నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్షలలో అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా రెండవ లెవల్కు సెలెక్ట్ అయ్యారని అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పటిష్టమైన పాఠ్యప్రణాళిక, అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఇంతటి ఘనవిజయం సాధించడం సాధ్యమైనదని తెలియజేశారు. క్యాట్ మొదటి లెవెల్ పరీక్షలలో భాగంగా మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 708 మంది విద్యార్థులు, ఫిజిక్స్ సబ్జెక్టులో 446 మంది విద్యార్థులు, కెమిస్ట్రీ సబ్జెక్టులో 754 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారని తెలియజేశారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన ఉపాధ్యాయులు, విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు. తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కృషి,పట్టుదల, ఉపాధ్యాయుల నిత్యం పర్యవేక్షణ చేయడం వలన ఇలాంటి విజయాలు సాధించడం శ్రీ చైతన్య విద్యాసంస్థలకు పరిపాటి అని అన్నారు. కార్యక్రమంలో అనంతపురం జోనుకు చెందిన ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్లు, ఉపాధ్యాయులు, ఏవోలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 28న వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 23:** ఈనెల 28వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాలలో ప్రజా ఉద్యమానికి సంబంధించి పోస్టర్లను వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 28వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాలలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## పీపీపీ విధానంతో వైద్య విద్య,వైద్య సేవలు భారం

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేదలకు వైద్య విద్య,వైద్య సేవలు భారం అవుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 38వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.సందర్భంగా మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి పేదలకు వైద్య విద్యను అందించాలని లక్ష్యంగా ఏర్పాటు చేశారన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలో కి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.రాష్ట్రంలో కరోనా కష్ట కాలంలో కూడా ప్రజలకు మెరుగైన సేవలందించి అక్కడ పడిన ఇబ్బందులను గుర్తించిన జగన్ అన్ని జిల్లాలలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ ఉండాలని,విద్యార్థులు వైద్య విద్యను చదవాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తే నేటి కూటమి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి గత ప్రభుత్వం ఏమి చేయలేదని ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ప్రజలు కూడా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని,వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తుందటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా,నాయకులు నాగరాజు,కుమార్,కాకర్ల శీనా,పద్మ,జాకీర్ ,రియాజ్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డులను త్వరగా పంపిణీ చేయండి..

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ ఆధ్వర్యంలో మండల డీలర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న డీలర్లు అందరూ మిగిలిన రేషన్ కార్డులను త్వరగా పంపిణీ చేయాలని సూచించారు మండల వ్యాప్తంగా 14176 కార్డులు వచ్చాయని అందులో 12635 కార్డులు పంపిణీ చేశారని తెలిపారు మొత్తం 89.13% పంపిణీ జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిఎస్డిటి మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి



**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 23:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న ర్యాంప్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతనిని గమనించిన స్థానికులు విషయాన్ని వైద్య బృందానికి తెలియజేశారు. దీంతో వారు పరీక్షించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచారు. వారి కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

## విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి.. చలో అమరావతి కార్యక్రమం

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా చాలి చాలని వేతనా లతో దుర్భర జీవనం సాగిస్తూ విద్యుత్ సంస్థలో వెట్టి చాకిరీ చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో అమరావతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు పిలుపు నిచ్చారు. చలో అమరావతి కార్యక్రమం కరపత్రాలను గురువారం ముదిగుబ్బలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, జేఎల్ఎం, గ్రేడ్ 2, పీ సి రేట్ వర్కర్లు, స్టోర్ హమాలీల మరియు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను ఏపీఎస్ఇ బి సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ఉన్న నాలుగు డిఏ లను వెంటనే విడుదల చేయాలని, వయోపరిమితి వయస్సు పెంచాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు 10 లక్షల గ్రాట్యుటీ, కోటి రూపాయల ఇన్సూరెన్స్, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్ పాటించి, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రాణాలు అరచేత పట్టుకొని ప్రజలు, విద్యుత్ వినియోగదారులకు సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీ వున్న పోస్టులను భర్తీ చేపట్టక ఉన్న కొద్ది మందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, ప్రశ్నించిన వారిని వేధిస్తున్నారని, ప్రమాదవ శాత్త మరణించినా, గాయపడిన కొద్దిపాటి పరిహారం అందిస్తున్నారన్నారు, కార్మికులతో పవర్ కమిటీ చేసుకున్న ఒప్పందం వలన కార్మికులకు ఎటువంటి ప్రయోజనము అందలేదన్నారు, తమకు జరిగిన అన్యాయాలను ప్రశ్నించిన వారిని బయటికి వెళ్లాలంటూ బెదిరింపులు చేపట్టారన్నారు, దశాబ్దాలుగా తమ హక్కులు డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారి వైఖరికి నిరసనగా చలో అమరావతి కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్జాన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మికంగా పీఏబీఆర్ డ్యామ్ ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంకోర్ర కోడు గ్రామపంచాయతీ పరిధిలోని పీఏబీఆర్ డ్యామ్ ను ఉరవకొండ నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఆకస్మికముగా పీఏబీఆర్ డ్యామ్ ను సందర్శించారు. అధికారులతో కలిసి పరిశీలించి డ్యామ్ యందు నీటి నిలువపై అధికారులతో ఆరా తీశారు. డ్యాం కట్టపై కలియతిరిగి డ్యామ్ గేట్లు వాటి నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరలో కుడికాలువకు నీరు విడిచే విధంగా త్వరలో పరిశీలిస్తున్నట్లు సూచనప్రాయంగా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రోళ్ళ నాగరాజు. అరవకూరు పుట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన కాన్సర్‌తో విలవిలలాడుతున్న 11 ఏళ్ల బాలుడిని ఆదుకోండి..

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

"ఆ బాలుడి నవ్వు మళ్లీ వినిపించాలి"
పుస్తకాలు తెరిచి చదవాల్సిన వయసులో
పెన్సిల్ పట్టే చేయి చుక్కలతో నిండిపోయింది...
ఆడుతూ పాడుతూ గడపాల్సిన బాల్యం
ఆసుపత్రి మంచం మీద బంధించబడింది...
అమ్మ కళ్లలో నిద్ర లేదు,
నాన్న మాటల్లో ధైర్యం లేదు...
చిన్న ప్రాణం కోసం కన్నీటి సముద్రం
ప్రతిరోజూ ఉప్పొంగుతోంది...
నవ్వే బదులు నొప్పితో వణికే క్షణం,
బాల్యం మసకబారిన వెలుగు...
కానీ ఒక సాయం చేయగల మనసుంటే,
జీవితం మళ్లీ పూలతో పూస్తుంది...
పాఠశాల గదిలో స్నేహితులతో ఆడుకుంటూ నవ్వులు చిందించాల్సిన వయసు.. కానీ ఈ చిన్నారి జీవితం మాత్రం అసహనకరమైన బాధలతో నిండిపోయింది. అనంతపురం వేణుగోపాలనగర్‌కు చెందిన కిరణ్‌కుమార్, కృష్ణ కుమారి దంపతుల 11 ఏళ్ల కుమారుడు అరుదైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నాడు.

తమ కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు తల్లిదండ్రులు ఇప్పటివరకు చేయించిన చికిత్సలతో ఆర్థికంగా పూర్తిగా కుదేలయ్యారు. వైద్యులు ఇంకా రూ.20 లక్షలు అవసరమని తెలిపారు. బంధువులు, స్నేహితుల వద్ద అప్పులు తీసుకుంటూ ఇప్పటి వరకు వైద్యానికి వెచ్చించినా, ఇక ముందుకు సాగేందుకు చేతులు ఎత్తేశారు.

కన్నీటి పర్యంతమవుతూ తల్లిదండ్రులు విన్నపం చేస్తున్నారు.

"మా బిడ్డను ప్రాణాలతో కాపాడాలని, దాతలు ముందుకు వచ్చి తోచినంత సాయం చేయాలని



మేము ప్రార్థిస్తున్నాం" అని కిరణ్‌కుమార్ దంపతులు వేడుకుంటున్నారు.

మీరు కూడా ఈ చిన్నారి ప్రాణరక్షణలో భాగస్వాములు కావచ్చు.

సాయం చేయదలచిన వారు ఫోన్‌పే లేదా గూగుల్‌పే ద్వారా 8549941047 నంబర్‌కి విరాళం పంపవచ్చు.

మానవతా దృక్పథంతో ముందుకు రండి...
ఒక చిన్నారి నవ్వు మళ్లీ వికసించేలా చేయండి.



## వద్రహొన్నూరులో ఉచిత పశుగర్భకోశ చికిత్సా శిబిరం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని వద్రహొన్నూరు గ్రామంలో రాయదుర్గం పశువైద్యులు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశుగర్భకోశ చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా.జి.వెంకటేష్ , స్థానిక మండల వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్, గ్రామ సర్పంచ్ అశోక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లింగనిర్ధారిత వీర్య వినియోగం, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పశుగ్రాస సాగుకై అందుతున్న ప్రోత్సాహం, ఏడాదికో దూడ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం పశుసంవర్ధక కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. ఈ శిబిరంలో 52 మంది పాడిరైతులు తమ పశువులకు వైద్యపరీక్షలు చేయించగా, 32 పశువులకు చూడి పరీక్షలు, 14 కట్టని పశువులను, 8 ఎండోమెట్రైటిస్ తో బాధపడుతున్న పశువులకు చికిత్సలు నిర్వహించారు. వాటికి కావాల్సిన మినరల్ మిక్చర్ పాకెట్లు, విటమిన్ ఇంజక్షన్లు, మినరల్ ఇటుకలు రైతులకు అందజేశారు. అలాగే 12 పశువులకు లింగనిర్ధారిత వీర్యం, ఎదసూదులు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఏడీ డా. ప్రకాష్, అనంత పురం డీఎల్డీఏ డా. శ్రీకాంత్, పశువైద్యులు డా.శిరీష, డా. శ్రీహర్ష, డా. మాధవి, తో పాటు గోపాల మిత్రలు, విశ్రాంత వీఎల్ఓ మల్లేశప్ప మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ఏఎస్పీ పై చేసిన వ్యాఖ్యలను అనంతపురం రేంజ్ డీఐజీ ఖండన

అనంతపురం క్రైమ్ మేజర్: న్యూస్‌ఫ డీఐజీ శేముషి మాట్లాడుతూ.. "మేము ఆల్ ఇండియా సర్వీసెస్ (AIS ) సభ్యులమై, దేశ సేవ మరియు భారత పౌరుల సేవ చేయడమే మా ప్రధాన ధ్యేయం గా ఉంటాయనీ, మతం, ప్రాంతం, కులం, వర్ణం మొదలైన వాటి తేడాలు మా సేవా ధోరణిని ఏమాత్రం ప్రభావితం చేయవు అని పేర్కొన్నారు".



"ఇలాంటి వ్యాఖ్యలు మా విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకం కలిగించవనీ, మా నిబద్ధతను లేదా మనోధైర్యాన్ని దెబ్బతీయవనీ తెలిపారు." "రాజ్యాంగం మరియు దేశములోని చట్టాలు మా దృష్టిలో అత్యున్నతమైనవనీ, మా చర్యలే మాటలకంటే బలంగా మాట్లాడతాయనీ పేర్కొన్నారు." "ఒక IPS అధికారి లేదా ఏ ప్రభుత్వ ఉద్యోగిని , అవమానకర భాషలో సంబోధించడం పరిపాలనా ప్రమాణాలకు విరుద్ధమని హెచ్చరించారు.""పోలీసు శాఖ ప్రజా శాంతి, భద్రత మరియు చట్ట స్వతంత్రత కాపాడటానికి నిరంతరం కృషి చేస్తుందనీ ,ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజలకు మా సేవా భావం మరియు నిబద్ధతను ఏమాత్రం ప్రభావితం చేయవనీ పేర్కొన్నారు." "మేము మా పోలీస్ విధులను నిబద్ధతతో, నిష్పాక్షికంగా కొనసాగిస్తాము," అని డా. శేముషి తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో వేగంగా గ్రామాల పురోభివృద్ధి...

### పంచాయతీల అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి బేష్...
### ఎమ్మెల్యే సింధూర ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గం లో విశేష అభివృద్ధి పనులు..
### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు పురోభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విరివిగా నిధులు ఇవ్వడం వల్ల అభివృద్ధిలో వేగం పుంజుకుందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నాయి. 2025–2026 సంవత్సరానికి పుట్టపర్తి నియోజకవర్గానికి 119 పనులకు రూ.6.84 కోట్లు తో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు అయ్యాయి. కొత్తచెరువు మండలానికి 29 పనులకు రూ.146 కోట్లు, బుక్కపట్నం మండలం 15 పనులకు 1కోటి, పుట్టపర్తి రూరల్ కు 9 పనులకు రూ. 1కోటి, నల్ల మాడ మండలానికి 21 పనులకు కోటి 10లక్షలు, ఓడి చెరువు మండలానికి 19 పనులకు 1కోటి 17 లక్షలు ఆమడ గూరు మండలానికి 26 పనులకు 1కోటి పది లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కృషి ఉందన్నారు.



## జిప్సం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి

అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 23: మండల కేంద్రంలోని అమరాపురం రైతు సేవ కేంద్రం నందు మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి మరియు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తో కలిసి గురువారం జిప్సం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ క్లస్టర్ డెమో ని ట్రెషన్ క్రింద 200 బ్యాగులు దిగుమతి చేయడం జరిగినది. మూడు గ్రామాలకుగాను హలుకూరు, గౌడ కుంట, అమరాపురం కు జిప్సం రావడం జరిగిందన్నారు. అవసరం ఉన్న రైతులకు జిప్సం తీసుకొని పోవాలని తెలియజేశారు. అవసరమైన రైతులకు మరల జిప్సం తెప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, అల్కూరు శ్రీనివాస్, మద్దనకుంట ఎంజారప్ప, గురు సిద్దప్ప, రాజప్ప, రైతుసేవ కేంద్ర ఇన్చార్జ్ రాఘవేంద్ర, మోహన్, చిట్నదుకు మాలింగప్ప, రఘు, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతరాయుడు, తమ్మడేపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు నూతన వస్త్రములు వితరణ

నార్పల మేజర్ న్యూస్: వీర జవాన్ వరికుంట్ల వెంకట సుబ్బయ్య మొదటి వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన సమాధి ఘాట్ వద్ద సత్య సాయి అనాధ ఆశ్రమం లో వున్న అనాధ పిల్లలకు నూతన వస్త్రాలను వారి భార్య లీలావతి మరియు కుటుంబ సభ్యులు అందజేసారు. అనంతరం వారందరికీ అన్నదానం నిర్వహించారు. వీర జవాన్ సుబ్బయ్య 20మంది పైగా తోటి సైనికులను కాపాడి మందుపాతరకు తాను బలైన విషయం తెలిసిందే. ఆయన జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు నూతన వస్త్రాలతో పాటు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించామని ఆయన భార్య లీలావతి తెలిపారు. నాగ



పిల్లలకు ఈ విధంగా సహాయం అందించినందుకు అనాధ ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో దూదేకులకు ప్రాతినిధ్యం కోసం ఉద్యమిద్దాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : చట్టసభలలో దూదేకులకు ప్రాతినిధ్యం కోసం అధికార, ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవడం కోసం ఐక్యంగా పోరాడుదామని నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎస్ బాజీ పిలుపునిచ్చారు. గురువారం నగర శివారులోని జేవీస్సీ ఫంక్షన్ హాలులో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బాజీ హాజరయ్యారు. సమావేశ ప్రారంభానికి ముందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, దివంగత చమన్ సాబ్ చిత్రపటానికి దుదేకుల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న... నేటికీ దూదేకులకు ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షలాదిమంది దూదేకుల జనాభా ఉన్నప్పటికీ.... ప్రస్తుత చట్టసభలలో ఒక్కరికి కూడా ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఎంపీగా ప్రాతినిధ్యం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడు దూదేకులకు హామీలు ఇస్తారు తప్ప... అధికారంలో కొసమే విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో దూదేకులు కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నూర్ భాషా దూదేకుల సంఘం ముందుంటుందని బాజీ తెలిపారు. దూదేకులందరూ కూడా ఐక్యంగా ఉండి.. సంఘాన్ని బలోపేతం చేసుకొని.. ప్రభుత్వాల నుండి రావాల్సిన హక్కులను, సంక్షేమ పథకాలను సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ మీరా, ప్రధాన కార్యదర్శి డి జి గఫూర్, రాష్ట్ర కోఆర్డినేటర్ కదిరి దస్తగిరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోదిన్ భాష, రాష్ట్ర ముఖ్య సలహాదారు దూదేకుల బాబయ్య, గౌరవ అధ్యక్షులు షేక్ మున్ని, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు షేక్ కాసింబి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు షేక్ రఫీ, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి తహేరా, నాయకులు షేక్ హామీన్, షేక్ ఖలేజా, బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ఘనంగా పోలీసు అమర వీరుల వారోత్సవాలు

**జిల్లా వ్యాప్తంగా పోలీసులు తమ పరిధుల్లోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహన**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో స్థానికంగా ఉన్న పోలీసులు ,పోలీసుల విధులు, సేవలు, వారి త్యాగాలు... సాధకబాధకాలపై క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన చేశారు. సమాజంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనదని...సాధారణ విధుల నుండీ ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసులు అహర్నిశలు శ్రమిస్తుండటంపై వివరించారు.కొన్ని చోట్ల ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసుల సేవలపై వ్యాసరచనలు నిర్వహించారు. అంతేకాకుండా విధి నిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాల వద్దకు వెళ్లి వారి యోగ సమాచారాలపై అడిగి తెలుసుకోవడంతో పాటు అమర పోలీసులకు నివాళులు అర్పించారు



## రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు శంకరయ్యను పరామర్శించిన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసీ వరుణ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు శంకరయ్య సతీమణి అనురాధ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జనసేన నాయకులు గురువారం మున్నా నగర్ లోని శంకరయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనురాధ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులతోనే మార్కెట్ యార్డ్ అభివృద్ధి సాధ్యం..

- రైతులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తాం..
- మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా రాగిణి
- మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి- మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రైతులతోనే మార్కెట్ యార్డ్ అభివృద్ధి సాధ్యమని మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా రాగిణి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా రాగిణి అధ్యక్షతన పలు రకాల వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్ యాడ్ అభివృద్ధి, ఆదాయం పెంచడం కోసం పలు రకాల అంశాలను వ్యాపారస్తులతో చర్చించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా చైర్మన్ భూమా రాగిణి మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం వ్యాపారస్తుల సూచనల మేరకు ముందుకెళ్తామని అన్నారు.



అలాగే రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అన్నారు. రైతులు ముఖ్యంగా ముందుకు రావాలని మార్కెట్ యార్డ్ ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీహరి, సెక్రెటరీ రంగనాథ, మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకుందాం

**విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవలు అందించాలి: సీఐ శ్రీహర్ష**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** సమాజం కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని విద్యార్థులు అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి మెరుగైన సేవలు అందించాలని సిఐ శ్రీహర్ష విద్యార్థులకు సూచించారు. గురువారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలు భాగంగా మండల పరిధిలోని స్థానిక విల్సెంట్ డి పాల్ పాఠశాలలో అమరవీరుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి ఆపదలు వచ్చినా మెరుగైన సమాజం కోసం ముందుండి ప్రాణాలను సైతం త్యాగాలు చేసిన ఎందరో మహానుభావులను స్మరించుకోవడానికి ప్రభుత్వం పోలీసుల అమరవీరుల దినోత్సవాలు జరుపుకుంటుందని దీని ద్వారా సమాజంలో అవగాహన కల్పించి బావి భారత పౌరులుగా ప్రతి విద్యార్థి ఎదగాలని మెరుగైన సమాజానికి నేటి విద్యార్థుల అవసరం ఉన్నదని అన్నారు విద్యార్థి దశ నుండే సమాజం పట్ల అవగాహన పెంపొందించుకొని తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంపికైనధనాపురం విద్యార్థిని

**పరిగి మేజర్ న్యూస్:** ఈనెల 27, 28 వ తేదీలలో పశ్చిమ గోదావరి లో జరగబోయే ఎస్జిఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ (అండర్ -17) బాలికల విభాగంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, ధనాపురం, పరిగి మండలం విద్యార్థిని జి. అక్షరారెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి మరియు పి.డి వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు తెలియ జేశారు. ఇటీవలే మండల స్థాయి వాలీబాల్ వైష్ణవి ఎంపికైనట్లు తెలిపారు.పరిగి మండలం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ధనాపురం బాలికలు వరుసగా అండర్ - 17, అండర్ -14 విభాగాలలో విజేతలుగా నిలిచారు విజేతలను గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి, ఉపాధ్యాయబృందం, ఎస్ఎంసీ చైర్మన్ శివలింగప్ప భాగ్యలక్ష్మి గ్రామస్థులు అభినందించారు.

## శ్రీ మాస్టర్ జూనియర్ కళాశాల విద్యార్థి అదృశ్యం...

**కేసు కూడా నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన శ్రీ మాస్టర్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి..**

**ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా..**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శ్రీ మాస్టర్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ... అనంతపురం రూరల్ మండలం పరిధిలో ఉన్న శ్రీ మాస్టర్ జూనియర్ కళాశాల లో గోరంట్ల కు చెందిన గంగాధర్ కుమారుడు దిలీప్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడని, బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి విద్యార్థి కనిపించకుండా పోతే ఎప్పుడో రాత్రి 10:30 గంటలకు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారన్నారు. కనీసం పోలీసులు కూడా ఫిర్యాదు చేయని మాస్టర్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్షులు మంజునాథ్, నగర కార్యదర్శి ఉమా మహేష్, నగర కౌన్సిల్ సభ్యులు సాయి, అరవింద్, వర, నాయకులు సన్నీ, రాజు, సంతోష్, విక్రమ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# వజ్రమన్నూరులో ఉచిత పశుగర్భకోశ చికిత్సా శిబిరం

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని వజ్రహొన్నూరు గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉప సంచాలకులు, పశుసంవర్థక శాఖ అనంతపురం వైద్యులు వెంకటేష్ ప్రారంభించారు. సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ, అరుణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉప సంచాలకు వైద్యులు వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు ఏడాదికో దూడ కార్యక్రమం అమలుపై దృష్టి సారించారు. అక్కడి సిబ్బందితో పశుసంవర్థక కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 52 మంది రైతులు సుమారు 32 పశువులకు చూడి పరీక్షలు, 14 కట్టని పశువులను, 8 ఎండోమెట్రైటిస్ తో బాధపడుతున్న పశువులకు చికిత్సలు చేసి వాటికి కావలసిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, విటమిన్ ఇంజక్షన్లు, మినరల్ ఇటుక రాళ్లు రైతులకు ఇవ్వడం జరిగింది. 12 పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ఎద సూదులు ఉచితముగా వేసినట్లు పశు వైద్యులు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. వెంకటేశ EO, DLDA డాక్టర్ ప్రకాష్ ఏడి, రాప్తాడు, డా. జె. శ్రీకాంత్ %ూూ, ఋణూ, ూూ%, డాక్టర్ ఏ శిరీష, డాక్టర్ శ్రీ హర్ష ఏరియా కోఆర్డినేటర్ ఎన్డిడిబి, డాక్టర్ మాధవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ గ్రేస్ సహాయ పరిచర్య ద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబంకు చేయూత

**దివ్యాంగుడు ఉమాపతికి నిత్యావసర సరుకులు స్టాండ్ పంపిణీ**



**గుమ్మఘట్ట మేజర్, న్యూస్:** గుమ్మగట్ట మండల పరిధిలో కోనాపురం గ్రామంలో దేవుని కృపలో నిస్సహయ ఉన్న సహోదరుడికి చేయూత ఇవ్వడం జరిగింది వివరాలు . ఇలా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామ నివాసి అయిన ఉమాపతి కి, దివ్యాంగుడు నెల రోజులు క్రిందట కింద పడటం వలన పూర్తిగా నడవకుండ ఇబ్బందుల్లో ఉన్నాడు ,అనంతపుర ము ,హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకొని చాలా ఖర్చులు పెట్టు కొన్నారు, ఇతనికి ముగ్గురు కూతుర్లు కుమారుడు ఉన్నారు అందరు చదువుతున్నారు ఎన్నో అవస్థలలో కష్ట పడి చదువుతున్నారు, ఇలా ఎన్నో రకాలుగా ఆర్థికముగా ఇబ్బంది పడుతున్నాడు ప్రస్తుతం కోనాపురం గ్రామంలో బెడ్ రెస్ట్ లో ఉన్నాడు అయితే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అవసరత లో,ఉన్నవారికి సహాయ ము, చేయుము అని పరిశుద్ధ గ్రంధము నందు యేసు క్రీస్తు ప్రభువు దేవుడు బోధించాడని ఆ మార్గంలోనే ఇలాంటి మంచి పనులు చేయడానికి దేవుని దయలో మాకు కలిగిన దానిలో జీసస్ గ్రేస్ సహాయ పరిచర్య ద్వారా ఇతనికి నడవడానికి స్టాండ్ నిత్యవసర సరుకులు కొంత ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది ఇలాంటి పనుల్లో భాగస్వాములైనందుకు చాలా సంతోషమని తెలిపారు మరియు ఇంకా ఎవరైనా చేయూత ఇవ్వాలని ఆశ కలిగిన వారు ఈ కుటుంబమునకు సహకారము అందించుదురని మనవి, ఈ కార్యక్రమములో జీసస్ గ్రేస్ సహాయ బృందం అనంతపురం జిల్లా, గోనబావి జాన్ పాల్ ,ఇసాక్ ,చందు డేవిడ్ పాల్ ,జోసెఫ్ ,జాన్సన్ అబ్రహం మత్తయి మైలరి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలి

**గతంలో విలీనం జరిగిన గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు**
**ఒకరాజకీయ పార్టీ లబ్ధి కోసం గ్రామాల ప్రజలను ఆర్థికంగా బలి చేయవద్దు**
**ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ఒకరాజకీయ పార్టీ లబ్ధికోసం గ్రామాల ప్రజలను ఆర్థికంగా బలి చేయవద్దని ధర్మవరం రూరల్ మండలంలో గల పలు గ్రామాలు ప్రజలు మున్సిపల్ కమిషనర్ వద్ద మొరపెట్టుకున్నారు. గురువారం ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ధర్మవరం రూరల్ మండల పరిధిలోగల పోతులనాగేపల్లి గ్రామపంచాయతీ, తుంపర్తి కాలనీ, రేగాటిపల్లి గ్రామ పంచాయతీ,రేగాటిపల్లి కాలనీ,కునుతూరు కాలనీ,పోతుకుంట గ్రామ పంచాయతీ,పోతుకుంట బీసీ కాలనీ ఆయా గ్రామ పంచాయతీలను కాలనీలను ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి విలీనం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని ఆయా గ్రామ పంచాయతీ, కాలనీల ప్రజలు ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణ మున్సిపల్ పరిధిలోకి రూరల్ మండల గ్రామాలను విలీనం చేయడాన్ని ఆయా గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని తక్షణమే మున్సిపాలిటీ లోకి గ్రామాల విలీన ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని మహేష్ చౌదరి డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో వ్యవసాయం పైన దిన కూలీలపై ఆధారపడి జీవిస్తున్న ఆయా గ్రామ ప్రజలు మున్సిపల్ పరిధిలోకి విలీనం అయిన తర్వాత ఇంటిపన్ను,నీటి పన్ను, తదితర ఇతరత్రా అధిక పన్నులను చెల్లించలేరని అదేవిధంగా విలీన ప్రక్రియకు సంబంధించిన గ్రామాల విలీన ప్రక్రియకు హేతుబద్ధత కూడా లేదని తక్షణమే విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలని మహేష్ చౌదరి కమిషనర్ నీ కోరారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుంటున్న తరుణంలో ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మన్న ప్రధాన కార్యదర్శి విజయసారథి మాజీ మండల అధ్యక్షుడు గొట్లూరు శ్రీనివాసులు, సింగల్ విండో డైరెక్టర్ పోతుకుంట రవి, ధర్మవరం రూరల్ మహిళా మండల అధ్యక్షురాలు తలారి వెంకటలక్ష్మి, రమేష్, కొండారెడ్డి, నారాయణస్వామి, పోతుల నాగేపల్లి అదెప్ప,ప్రసాద్, ఐ టి డి పి రాము ,అనిల్, అమర సుధాకర , భాస్కర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ అసిస్టెంట్ పై అవినీతి విచారణను బహిరంగపరచాలి



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా ఐసీడీఎస్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐ సి డి సి సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై విచారణ వివరాలను వెల్లడించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. గురువారం ధర్మవరం పట్టణంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ప్రధాన ఐసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న నారాయణరెడ్డి అవినీతి అక్రమాలపై పలు దినపత్రికలలో కథనాలు వస్తున్నాయన్నారు. ఈ కథనాల ఆధారంగా ఆయన అవినీతి చిట్టాను విచారించినప్పటికీ ఇప్పటికీ బహిరంగపరచకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటోనని ఆయన ప్రశ్నించారు. అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతున్నటువంటి వాటిని ఆధారంగా తీసుకొని ఐ సి డి సి రీజినల్ డైరెక్టర్ ఆర్జెడి రోహిణి అక్టోబర్ 13వ తేదీన విచారణ చేపట్టడం జరిగింది. అయితే విచారణ జరిగి దాదాపుగా పది రోజుల గడుస్తున్న కూడా ఇంతవరకు ఆయన యొక్క విచారణ వివరాలను బహిరంగపరచడంలో అధికారులు విఫలమయ్యారని న విమర్శించారు. ఇప్పటికైనా విచారణ చేసినటువంటి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘంగా కోరుచున్నామన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహేష్, ఆనంద్, సురేష్, గిరి తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ యాదవ మహాసభ

### రాష్ట్ర కార్యదర్శిగా దేవా నరసింహులు యాదవ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పెనుకొండ నియోజక వర్గం లోని గోరంట్ల మండలం ఏం కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, యాదవ సంఘం నాయకులు దేవా నరసింహులు యాదవ్ (దేవా నరసింహప్ప)ను నియమిస్తూ అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక వెంగళరావు యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా అఖిల భారతీయ యాదవ మహాసభకు సహాయ సహకారాలు అందించడంతో పాటు యాదవ హక్కుల కోసం పనిచేశారని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలోను అనేక యాదవ సమస్యలపై పని చేస్తూ, సంఘం పటిష్టత పరుస్తూ, పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి యాదవ సంఘం నిర్మాణం మరింత పటిష్ట పరిచి కులస్తుల అభివృద్ధి కోసం వారి ఐక్యతను పెంపొందించాలని, అఖిల భారతీయ యాదవ మహాసభ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాగా వెంగళరావు యాదవ్ తో పాటు జిల్లా అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులకు, రాష్ట్ర యాదవ్ కమిటీ సభ్యులకు, కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశారాణి ఇంటి పైకప్పుకు సొంత నిధులు అందిస్తా

**ఎమ్మెల్యే సురేంద్ర బాబు**




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో గత రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఇంటిపై కప్పు కూలిపోయింది. వర్షానికి తమఇంటి పైకప్పు కూలిపోయింది,ఆర్థికంగా చితికిపోయిన తమకు సహాయం అందించాలంటూ బాధితురాలు ఆశారాణి గురువారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబుకు సమస్యను విన్నవించింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఇంటి పైకప్పు కోసం తనసొంత నిధులతో రేకులు ఏర్పాటు చేసిసహాయని అందిస్తానని ఆమెకు భరోసా ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా నూతన ఇల్లు మంజూరు కొరకు సహకరిస్తానన్నారు.ఎమ్మెల్యే స్పందనకు ఆశారాణి సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు సింగిల్ విండో అధ్యక్షులుగా బిల్లే ముత్యాలప్ప ప్రమాణస్వీకారోత్సవం..

**టిడిపి అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయండి... బిల్లే ముత్యాలప్ప**



రామగిరి మేజర్ న్యూస్: నేడు నూతనంగా ఎంపికైన సింగిల్ విండో అధ్యక్షులు బిళ్ళే ముత్యాలప్ప ప్రమాణ స్వీకారోత్సవం ఉదయం 9:00 గంటల నుంచి11:00 వరకు రామగిరి మండలం కేంద్రంలో" రామగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం దగ్గర జరుగుతుంది అనితః కార్యక్రమానికి పరిటాల కుటుంబం అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని నూతనంగా ఎంపికైన సింగిల్ విండో అధ్యక్షులుగా బిల్లే ముత్యాలప్ప పిలుపునిచ్చారు. నూతన డైరెక్టర్లుగా గంతి మర్రి చంద్రాయుడు, వై. నాగరాజు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కావున రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమానికి హాజరై ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు,టి ఎన్ యు టి ఎస్ సి విశ్వనాథ్ యాదవ్,రైతు సంఘం అధ్యక్షులు పూజారి హక్కులప్ప, టిడిపి నాయకులు బోయ ఓబులేసు, వడ్డే నాగరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ఈనెల 7వ తేదీన అనంతపురం లోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీల్లో ధర్మవరం లోని జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులలో అండర్ 17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్. ఐశ్వర్య ఎస్. అతికా అలాగేఅండర్ 19 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎస్ అక్షిత ఎస్. జుహా తబుసుమ్ ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు ఎంపికైన విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సిస్టర్ సుజాత, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తోటి విద్యార్థులు హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరమును సద్వినియోగం చేసుకోండి..

**ఎంపీడీవో సాయి మనోహర్.**

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయతీలలో తెలపబడిన పాఠశాల యందు ప్రత్యేక ఆధార్ శిబిరమును నిర్వహించడం జరుగుతోందని, కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 23వ, 24వ తేదీలలో గొట్లూరు -1 జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు, గొట్లూరు -2 లో ఎంపీ యూపీ పాఠశాల యందు 25వ 27వ తేదీలలో, అదేవిధంగా చిగిచెర్ల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు ఈనెల 28వ 29వ 30వ తేదీలలో ఉంటుందని తెలిపారు. కావున ఏఎంఎం మహిళా పోలీస్ స్కూల్ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ఆధార్ శిబిరమును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ ఆధార్ శిబిరాలలో డిజిటల్ సహాయకులతో పాటు పంచాయతీ కార్యదర్శి మహిళా పోలీసులు కూడా ఉంటారని తెలిపారు.

## రేపు మంత్రి సత్యకుమార్ యాదవ్ రాక

**ఉమ్మడి అనంత జిల్లాలో సుడిగాలి పర్యటన**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ 25వ తేదీ నుంచి రెండు రోజులపాటు ఉమ్మడి అనంత జిల్లాలో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. అక్టోబర్ 25 శనివారం ఉదయం 10:00 గంటలకు అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 1:00 గంటకు బత్తలపల్లి మండలం డి చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:15 నిమిషాలకు ధర్మవరం పట్టణం నాగులభావి వీధి, తేరుబజార్ నందు శ్రీ నాగులభావి గంగమ్మ తల్లి జాతారా కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ధర్మవరం రూరల్, కత్తె కొట్టాల, పోతులనాగేయపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించబోవు సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారు. అక్టోబర్ 26 ఆదివారం ఉదయం 10:00 గంటలకు అనంతపురంలో సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారనీ మంత్రి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.




## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రస్తుతం ప్రపంచంలో యువత అంతా మాదకద్రవ్యాలకు, సెల్ ఫోన్ కి బానిసై బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిఘమా ఫౌండేషన్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్, కే. హెచ్ మైండ్ కేర్ హాస్పిటల్, కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంయుక్త ఆధ్వర్యంలో యువతకు మాదకద్రవ్యాల నివారణ, మొబైల్ అడిక్షన్, ఇంటర్నెట్ అడిక్షన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షత వహించగా, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరివర్తన అనే కార్యక్రమం ద్వారా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు యువత బానిస కాకూడదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మస్తానప్ప, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కే. జయ మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్, అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ రమేష్ బాబు, నారాయణస్వామి, నీలి వెంకటేశులు, ప్రభాకర్, రామాంజనేయులు, రమేష్, నాగేంద్ర, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు పి గోపి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా క్లైమ్‌ల పరిష్కారం

### ఈ ఆర్ ఓ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులకు సంబంధించి ఫారం 7, ఫారం 8 క్లయములను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఉరవకొండ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటరు నమోదు అధికారి ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో మాట్లాడారు. ఓటరు జాబితాలో ప్రతి సమస్య పరిష్కారానికి బిఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్లాలని గుర్తు చేశారు. ఫారం 7, ఫారం 8 సంబంధించి ఫిర్యాదులను అదే బూతుకు సంబంధించి ఓటరు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఒక్కొక్కరు 5 కు మించి క్లెయిమ్లు ఇవ్వ కూడదని గుర్తు చేశారు. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలోనే నిర్వహించాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బిఎల్వోలు బి ఎల్ ఏ లకు సంబంధించి



వివరాలను అన్ని పార్టీల ప్రతినిధులకు తెలపాలని కోరారు. ప్రతి ఓటరు వారి ఆధార్ కార్డుకు అనుసంధానం చేయాలని పార్టీల ప్రతినిధులు ఈఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, వజ్రకరూరు తహసిల్దార్ నరేష్, బెలుగుప్ప తహసిల్దార్ అనిల్ కుమార్, ఎన్నికలు డిప్యూటీ తహసిల్దార్ సి. వి వరప్రసాద్, ఆర్ఐ రామకృష్ణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ అశ్వర్థ, తెలుగుదేశం నాయకులు పెద్దకోట్ల రాజేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బసవరాజు, జనసేన నాయకులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీన, సిపిఎం నాయకులు మధుసూదన్, సిపిఐ నాయకులు చెన్నా రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోర్ గద్ది ఛోడ్ నినాదంతో కోటి సంతకాల సేకరణ...

### ఈ నెలాఖరు వరకు గడువు పెంపు

### డీసీసీ అధ్యక్షుల సమావేశంలో పీసీసీ అధ్యక్షురాలు ఆదేశాలు జారీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అసెంబ్లీ కోఆర్డినేటర్లు జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జ్‌లకు ఓట్ చోర్ గద్ది ఛోడ్ నినాదంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి సంబంధించిన సంతకాల జాబితాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్లు ఈ నెలాఖరు వరకు గడువు పొడిగిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లా అధ్యక్షులకు, జిల్లా ఇన్చార్జులను కోరుతున్నామని ఆమె పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని డీసీసీ అధ్యక్షుల సమావేశం లో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత వరకు సేకరించిన కోటి సంతకాల జాబితాలను పీసీసీ అధ్యక్షురాలకు అందించామని యంయచ్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ఇన్చార్జ్, మీ జిల్లాకు చెందిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పూర్తి సంతకాల జాబితాలను సేకరించి, ఈ నెల 31వ తేదీ లోపల రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవనక్కు చేరవేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిసిసి అధ్యక్షులు, జిల్లాల ఇన్చార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడండి

### వినియోగదారులకు సూచించిన ఏఈ శంకర్ నాయక్



కనేకల్లు, మేజర్ న్యూస్ : గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షం వలన విద్యుత్ ప్రమాదాలు మరియు ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలనీ విద్యుత్ ఏఈ శంకర్ నాయక్ వినియోగదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏ ఈ శంకర్ నాయక్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలు వైర్లు మోటార్లు మీటర్లు తాకవద్దు అన్నారు. దుస్తులు బయట ఆరేసేటప్పుడు, ఎలక్ట్రిక్ వైర్లకు దగ్గరగా ఆరేయవద్దు, పొలాల్లో పనిచేస్తున్నప్పుడు కరెంట్ వైర్లు నేలమీద పడి ఉన్నాయేమో గమనించాలన్నారు. నీటితో నిండిన ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఉన్నాయేమో ముందుగా గమనించండి. చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వైర్ల దగ్గరికి రానివ్వవద్దు. అనుమానాస్పదంగా ఎక్కడైనా వైరు కిందపడితే వెంటనే ఎలక్ట్రిసిటీ అధికారులకు సమాచారం అందించాలి అన్నారు. నీరు తాకిన స్విచ్‌లు లేదా మోటార్లను తక్షణం ఆన్ చేయకండి, గుంతలు, చెరువులు, ఏటువాగుల దగ్గరికి వెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలి అన్నారు. వర్షాల సమయంలో నీటిని మరిగించి (వేడి చేసి) తాగండి దాంతో రోగాలను అరికట్టవచ్చు అన్నారు. విద్యుత్తుతో ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు.

## శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. సాంకేతికపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, నేర నియంత్రణల పట్ల అప్రమత్తత అవసరమన్నారు... ద్విచక్ర వాహనదారులు లైసెన్స్, హెల్మెంట్, ఉపయోగించాలన్నారు.. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధిస్తున్నట్లు ఆయన తెలిపారు.. అనంతరం పలు విషయాలు మేజర్ న్యూస్ తో ఆయన పంచుకున్నారు.. మండలంలో పంచాయతీలకు పోకుండా, గ్రామాలలో ఏవైనా సమస్యలుంటే తమ దగ్గరకు వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామాలలో కక్షలు పెట్టుకుని తమ జీవితాలను అఘత్యం చేసుకోకూడదని సూచించారు. అనంతరం పలు గ్రామాలలో ప్రధాన వీధుల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కే.శ్రీనివాసులు పోలీసులు రామాంజనేయులు, రంగారెడ్డి మల్లికార్జున, కృష్ణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలి

### నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టల్ కేటాయించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు వినతి పత్రం

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని, అలాగే నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టల్ ని మాకు పెళ్లిళ్లు చేయడానికి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నామని అది మాకు అప్పగించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి కంబదూరు టిడిపి సీనియర్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే స్పందించి కలెక్టర్ తో ఫోన్లో మాట్లా దండం అధికారులతో మాట్లాడే మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీడ్ క్యాప్ సీనియర్ నాయకులు ఆవుల తిప్పే స్వామి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, డీలర్ మల్లికార్జున, గంగాధర, డీలర్ నరసింహమూర్తి, విజయ్ కుమార్, మీసాల రామాంజి, యుగంధర్, పేరూరు మల్లేష్, పెయింటర్ రవి, డీలర్ రాజ్ కుమార్, డ్రైవర్ ప్రసాద్, ఎలక్ట్రికల్ వన్నూరు స్వామి పూల హరి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి... -కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోని కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ని కలిసి పలు వినతిపత్రాలను అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడా కూడా సరైన రహదారులు లేక గ్రామాల్లోని ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్నారని, బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు వెంటనే పరిహారం అందించి కాలువ పనులు వేగంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పనులు చేసుకుంటున్నారని అలాంటి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించేందుకె తిమ్మసముద్రం ఏ పి ఐ ఐ సి భూములలో మౌళిక వసతులు కల్పించి తగిన పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చూడాలని, రైతులకు రాయితీ ద్వారా ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించాలని, ఉద్యాన పంటల పెంపకంపై మరింత దృష్టి సారించి రైతులకు మామిడి, చీని ఇతర పండ్ల తోటల సాగుకు అవకాశం కల్పించాలని, నియోజకవర్గంలో ఎక్కువగా టమోటా పండిస్తారని గిట్టుబాటు ధర లేక రోడ్ల మీద పారబోస్తున్నారని వారికోసం టమోట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## రాష్ట్రపతి అవార్డు (మై భారత్ - ఎన్ఎస్ఎస్) గ్రహిత పృథ్విరాజ్ కు ఘన సన్మానం

### అభినందనలు తెలిపిన చిన్నంపల్లి గ్రామం యువకులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పృథ్విరాజ్ కు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కేటగిరీలో మై భారత్ అవార్డ్ 2022-23 అందుకోవడం తెలిసిందే. ఇందులో భాగంగా శెట్టూరు మండలం చిన్నంపల్లికి చెందిన ముమ్మల ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతుల పెద్ద కుమారుడు పృథ్విరాజ్ ను ఆ గ్రామానికి చెందిన యువకులు అభినందనలు తెలియజేశారు. సొంత గ్రామానికి చెందిన పృథ్వి రాజ్ చిన్నంపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తించేలా చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబును విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించిన నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 26వ తేదీన ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం, తదితర కార్యక్రమాలకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు గురువారం ప్రజావేదికలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు, స్వామి వారి సేవా కార్యక్రమాలలో పాల్గొంటానని నాగిరెడ్డిపల్లి గ్రామస్తులకు ఎమ్మెల్యే తెలిపారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా కిరణ్ చౌదరికి ఘన సన్మానం



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా కిరణ్ చౌదరి కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన సేవలు అమోఘం అని కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ వాల్మీకి లక్ష్మీదేవి, రమేష్ లు తెలిపారు. నేషనల్ టీచర్స్ డే పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏ ఐ సి ఎఫ్, యునెస్కో వారి సౌజన్యంతో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును చల్లా కిరణ్ చౌదరి స్వీకరణ ఆయన సేవలు మరువలేనివి, ఆంధ్రప్రదేశ్ లో స్పోర్ట్స్ మరియు గేమ్స్ కోసం కృషి గొప్పది, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఇంటర్నేషనల్ బైబిల్ టీచర్ వైవస్ విమల రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీ దేవి రమేష్, వైస్ చైర్మన్ కొనంకి రాజశేఖర్, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపూరి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, సీనియర్ జర్నలిస్ట్ లింగ ప్రసాద్ లు అతిథులు పాల్గొని వారిని ఘనంగా మెమెంటో జ్ఞాపిక, దుస్సలువలతో సన్మానం చేశారు. ఈ సమావేశంలో రెవరెండ్ ఐసయ్య, పాస్టర్ డివిన్ పాల్, మహిళా అధ్యక్షురాలు సెలిన చౌదరి, ప్రో ఇన్ లైన్ జిమ్ చైర్మన్ నవీన్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ హేమంత్ చౌదరి, విద్యుల్లత, వినయ, పాస్టర్స్ మనశే, జాషువా జహంగీర్, జేమ్స్ నాయక్, జాన్ పాల్, విజయ్ కుమార్, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించాలి

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం శీర్పి చెరువు మరియు బెలుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9, 10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9, 10ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసనాయక్, డిఈ వెంకటరమణ, ఏఈఈ ఏ సుదర్శన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వేబ్ పకడ్బందీగా జరిగితేనే... భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా రీ సర్వే చేపడితే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేకూరుతుందని డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ ఉన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్. మహబూబ్ భాషా తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన అర్జీల సత్వర పరిష్కారానికి సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన 100 అర్జీల్లో 95 అర్జీలు భూమికి సంబంధించిన కేసులేనని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే నిర్వహిస్తే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, దీంతో ప్రభుత్వానికి సబ్సిడీ భారం తగ్గుతుందని తెలిపారు. గత నెల మే నుంచి ప్రస్తుతం అక్టోబర్ వరకు వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి ఇప్పటిదాకా 67అర్జీలు వచ్చినట్లు, అందులో 37అర్జీలకు పరిష్కారం చూపగా, మిగిలిన 30అర్జీలకు పరిష్కారం చూపాల్సి ఉందని చెప్పారు. రీ సర్వే కు సంబంధించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 18అర్జీలు రాగా వాటిలో 9 అర్జీలను పరిష్కరించినట్లు వెల్లడించారు. రీ సర్వే కు సంబంధించి సమాచారాన్ని సంబంధిత రైతులకు అందజేయడం మన వంతు బాధ్యతగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుంది

### - ఎమ్మెల్యే సురేంద్రబాబు

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే 22మందికి రూ.10లక్షల32వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటుందని, అనారోగ్యానికి గురైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అండ గా ఉంటుందని ఎమ్మెల్యే సురేంద్ర బాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు 22 మందికి, 10లక్షల 32వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అనారోగ్యానికి గురైన ప్రజలకు కూటమి ప్రభుత్వము నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నా మన్నారు. అనారోగ్యానికి గురై, అప్పులు చేసి ఆస్పత్రులలో చూపించుకోలేని దీనస్థితిలో ఉన్న బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యంగా ఉండి బాధపడుతున్నారు. వారు మీ సమస్యలను ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మీ ఆరోగ్యాలకు నేను అండగా ఉంటానని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ప్రజావేదికలో బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, కన్వినర్లు శివన్న, గోళ్ల వెంకటేష్, మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మహిళా సర్పంచ్



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం సంతెబిదనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లలిత,మండల వైసీపీ కన్వీనర్ రాము గురువారం విజయవాడలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి రాబోయే కాలంలో కాబోయే సీఎం మీరేనంటూ ఆకాంక్షించారు. సర్పంచ్ లలిత ఆమె భర్త రాము కు వైయస్ జగన్ ఆప్యాయంగా పలకరించి హిందూపురం నియోజకవర్గం రాజకీయ పరిస్థితులు గూర్చి అడిగి తెలుసుకుంటూ వైసీపీ సమన్వయకర్త దీపిక కు పార్టీ పట్ల సహాయ సహకారాలు అందించాలని సూచించారు.గత వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి పార్టీని బలోపేతం చేయాలని వైయస్ జగన్ వారికి సూచించారు,దాదాపు మూడు సంవత్సరాల పాటు కష్టాలు ఉంటాయని ఆ తర్వాత మంచి కాలం వస్తుందని అంతవరకు సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజలకు అండగా నిలవాలని తెలిపారు. మీ యొక్క ధైర్య సాహసాలు, మీకున్న రాష్ట్ర అభివృద్ధి చేయాలన్న సంకల్పం తమకు ఎంతగానో నచ్చిందని మీ సూచన సలహాలు మేరకు పార్టీని బలోపేతం చేస్తామని సర్పంచ్ లలిత, కన్వీనర్ రాము పేర్కొనడంతో వైఎస్ జగన్ చిరునవ్వుతో అభినందించారు.

## విద్యుత్ శాఖ పరపతి సంఘం సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి...

**సెక్రటరీ ఆస్తులపై విచారణ చేపట్టాలి..**

**ఏసీపీ అండ్ హెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రోషన్ రబ్బాజ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విద్యుత్ శాఖలో పని చేసే సీనియర్ అసిస్టెంట్, విద్యుత్ శాఖ పరపతి సంఘం కార్యదర్శి రాఘవేంద్ర హర్షపై చర్యలు తీసుకోవాలని యాంటీ కరప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ (ఏసీపీ అండ్ హెచ్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ రోషన్ రబ్బాజ్ డిమాండ్ చేశారు. గురువారం విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ రోషన్ రబ్బాజ్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కార్యాలయంలో కూడా మహిళా ఉద్యోగుల పట్ల సెక్రటరీ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పై అధికారలన్నా లెక్కలేదని, ఎస్సీ ఎస్టీలంటే చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ పరపతి సంఘం ముసుగులో కోట్లు అక్రమార్జన చేసినట్లు విమర్శలు కూడా ఉన్నాయన్నారు. అంతేకాకుండా విద్యుత్ శాఖ పరపతి సంఘంలో వైసీపీ వారి నుంచి కోట్లు డిపాజిట్ చేయించినట్లు తెలిసిందన్నారు. విద్యుత్ కళాభారతి నిర్వహణపై టెండర్లు పిలవడం లేదని, నష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు టెండర్లు పిలవడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతను ఉద్యోగంలో చేరినప్పుడు అతని ఆస్తి ఎంత ? ప్రస్తుతం ఎంత ఆస్తి ఉందనే కోణంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని షేక్ రోషన్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి.



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎస్ రాయపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ కుమారుడు సద్దాం గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి గురువారం రాయపురం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. తెలుగుదేశం పార్టీ మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటు, అండగా నిలుస్తుందని ఆయన బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## గ్రామ సేవలో టిడిపి నాయకులు సుధాకర్



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో సైడ్ కాలవలలో పేరుకుపోయిన చెత్తను టిడిపి నాయకులు బోయ సుధాకర్ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు కాలువలలోని చెత్త,చెదారంను శుభ్రం చేయించడంతో పాటు మురుగు నీరు పోయే విధంగా చేయించినట్లు తెలియజేశారు.

# పేదలకు వైద్యాన్ని దూరం చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యమా - మాజీ ఎంపీ తలారి రంగయ్య

**మూడుసార్లు ముఖ్యమంత్రి... మెడికల్ కళాశాలలు ఎక్కడ?**

**వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసాం - మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యమా అంటూ మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. మండల పరిధిలోని మాముదూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు వైద్యం దూరం చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య లక్షమని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. చంద్రబాబు నాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో 17మెడికల్ కాలేజీలు మంజూరు చేయడంతో పాటు, 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను, కూటమి ప్రభుత్వం ప్రవేట్ వారికి ధారా దత్తం చేస్తుందని మాజీ ఎంపీ మండిపడ్డారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు బిటిపి కాలువలో తోడిన మట్టిని కూడా అక్రమంగా అమ్ముకుంటున్నారని, బెల్ట్ షాపుల ద్వారా ప్రతి బాటిల్ పై అదనంగా 30రూపాయలు పేద ప్రజల నుండి వసూలు చేస్తున్నారని మాజీ తలారి రంగయ్య ఎమ్మెల్యే సురేంద్రబాబు పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇంకా ఎన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారని, రాబోయే ఎలక్షన్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎంపీ అన్నారు. అనంతరం కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమంలో ప్రజల నుండి సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరప్ప, ఎంపీపీలో కంభం చంద్రశేఖర్ రెడ్డి, భీమేష్, మండల కన్వీనర్ గోళ్ళ సూరి, హనుమంతరాయుడు, ఉపాధ్యక్షులు రాము, జిల్లా లీగల్సెల్ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, ప్రతాప్, కార్యదర్శులు గోపాల్ రెడ్డి మంజునాథ్, రైతు విభాగం అధ్యక్షులు అవినాష్ రెడ్డి, వికలాంగుల అధ్యక్షులు పాత లింగ, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, ఈశ్వర్ రెడ్డి, బాధ పల్లప్ప, మంజు వైసిపి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయిస్తా

**హెచ్ఎల్సి ఆయకట్టుదారులకు ఎమ్మెల్యే కాలవ భరోసా**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి రైతులను తప్పక ఆదుకుంటామని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. కనేకల్ మండలం గంగలాపురం హెచ్ఎల్సి ఆయకట్టు కింద సాగైనా పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయకట్టుదారులను ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్న పరిస్థితుల్లో 80 టీఎంసీల నీరు నిల్వ చేయాలని అధికారులు చెప్పడంతో రైతాంగంలో ఆరంభంలో ఆందోళన వ్యక్తమయిందన్నారు. రైతులు పంటలు పండించుకోవడానికి అవసరమైన నీరు ఇవ్వడంతో పాటు అవసరమైన ఏర్పాటు పూర్తిస్థాయిలో చేయగలిగామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆరోజు నీటిపారుదల నిపుణులు కన్నయ్య నాయుడునీ పంపించి సకాలంలో గేట్ల సమస్యను పరిష్కారం చేయడం వల్ల నీటిని నిల్వ చేయగలిగామన్నారు. ఆ రకంగా ముఖ్యమంత్రి చొరవతో ఈ రోజు రైతుల పంటలు కాపాడగలిగామన్నారు. ఈరోజు పంటలు చూస్తా ఉంటే చాలా ఆనందంగా ఉందన్నారు. పంట దిగుబడులను అమ్ముకోవడానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. ఇప్పటికే 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి జిల్లా అధికారులకు అవసరమైన అనుమతులు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసారి ఆరంభంలో అనుకోకుండా యూరియా కష్టాలు వచ్చిన కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ డబల్ ఇంజన్ కూటమి సర్కార్ అధికారంలో ఉండడం వల్ల సమస్యను త్వరగా పరిష్కరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఏ రాష్ట్రానికి ఇవ్వనంత ఎక్కువ మోతాదులో మనకు యూరియా కేటాయించడంతో సమస్యను అధికమించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే రైతులకు ఇన్ని రకాల ప్రయోజనాలు చేకూరుతున్నాయని వివరించారు. రైతులందరూ కూడా కూటమి ప్రభుత్వానికి చేదోడు, వాదోడుగా నిలవాలని సూచించారు. రైతులు నిండు మనసుతో ఆశీర్వాదాలు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, ఆనందరాజు, బిటి రమేష్, సర్పంచ్ జయరాం చౌదరి చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.


# ఎక్సైజ్ సురక్ష యాప్‌తో నకిలీ మద్యంకు చెక్

**మద్యం వినియోగదారులకు ఎమ్మెల్యే కాలవ సూచన**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** నకిలీ మద్యాన్ని నిరోధించడంలో కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యాన్ని వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం ఆయన ఓ మద్యం దుకాణంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పని తీరు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పరిశీలించారు. ఈ యాప్ ప్రయోజనాలను సెల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి ఆయనే పరిశీలించారు. నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పొందగలుగుతున్నామా లేక అది నకిలీ మద్యమా అనే విషయాన్ని ఈ యాప్ ద్వారా వినియోగదారులు తెలుసుకొనే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ యాప్ ప్రయోజనాల గురించి వివరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఎవరైనా వాళ్ల సెల్ ఫోన్ లో ఇన్ స్టాల్ చేసుకోవచ్చన్నారు. మద్యం దుకాణానికి వెళ్లి బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తేఆ మద్యం తయారీ సంస్థ సరఫరా దారులు ఎప్పుడు ఎక్కడ తయారు చేశారు ప్రభుత్వ ధర తదితర వివరాలన్నీ కనిపిస్తాయన్నారు. దాంతో నకిలీ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు నాణ్యమైన ప్రభుత్వ మద్యాన్ని నిర్ణయించిన ధరకు వినియోగదారుడు పొందగలిగే వెసులుబాటు లభిస్తుందన్నారు. నకిలీ మద్యం అమ్మకాలను పూర్తిగా నిరోధించడానికి ఈ యాప్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నకిలీ బ్రాండ్ల వేలమంది ప్రాణాలు హరించాయన్నారు. లక్షలాదిమంది మంది ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుకున్న ఆనాటి పాలకులను చూశామని నాటి పరిస్థితిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు బసవరాజు ఆది ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరైన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల టిడిపి సీనియర్ నాయకుడు జిల్లా కార్యదర్శి మల్లికార్జున కుమారుడు వంశీకృష్ణ స్నేహ లత నిశ్చితార్థ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు బెలుగుప్ప శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని వంశీకృష్ణ స్నేహలతలను ఆశీర్వదించారు. మంత్రి, ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం మంత్రి స్థానిక టీడీపీ నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బినామీల కోసమే ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

**వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొనుగంటి చైతన్య సారథ్యంలో పట్టణంలోని సద్భవన్ సర్కిల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం అసెంబ్లీ అబ్జర్వర్ ఫయాజ్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన బినామీలకు లబ్ధి చేకూర్చడానికే ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడుతున్నారని, ఈ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేదల వైద్యానికి భరోసా కల్పించడంతో పాటు పేద విద్యార్థులు అందరూ డాక్టర్లుగా కావాలనే సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో భారీ సంఖ్యలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టారన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కళాశాలలో పూర్తి కూడా చేశారని, పేద విద్యార్థుల బాధలను అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. చంద్రబాబు మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రభుత్వ మెడికల్ కళాశాలలను యథా విధంగా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చౌళూరు మధుమతి రెడ్డి, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు మనోజ్ జూలియట్ (మింటూ), కదిరీష్, భారీ సంఖ్యలో విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వార్డు పర్యటన



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో మార్కండేయ నగర్, మేళాపురం ఏరియాల నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయ నగర్ లో ప్రధానంగా రోడ్లు సమస్య ఎక్కువగా ఉందని, వర్షాల కారణంగా ఆ రోడ్లు బురదమయమై, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకొని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని, ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92.5 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగమణి, వార్డు ఇంచార్జ్ మహమ్మద్ అమీన్, టీడీపీ నాయకులు నజీర్, నూర్, జనసేన నాయకులు నాగభూషణ్, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జుంజప్ప స్వామి జాతరకు ఎమ్మెల్యే అమిలినేనిని ఆహ్వానించిన గ్రామస్థులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన జుంజప్ప స్వామి జాతర ఈ నెల 27న జరుగుతుందని తప్పకుండా జాతరకు వచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని ఆహ్వానించిన గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు. అలాగే జాతర సందర్భంగా మోరెపల్లి గ్రామంలో అదే రోజు సాయంత్రం ఆణిముత్యాలు అనే నాటక ప్రదర్శనకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అనంతలో 'వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం' పోస్టర్లు విడుదల

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం'పై రూపొందించిన పోస్టర్‌ను గురువారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈనెల 28వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపడుతున్నామని,ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని ఆయన కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఉధృతం చేయడంలో భాగంగా అక్టోబర్ 28వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఆర్డీఓలు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగుతుందని వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాలలో ప్రారంభమైన మహిళల కబడ్డీ పోటీలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ మహిళల కబడ్డీ పోటీలు ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి అనంతపురం లో గురువారం ప్రారంభమయ్యాయి. ఇందులో విశ్వవిద్యాలయ పరిధిలోని 10 అనుబంధ కళాశాలలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి పద్మశ్రీ మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా తీసుకుని క్రీడా కౌసల్యాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా సెక్రెటరీ స్పోర్ట్స్ బోర్డ్ ఎస్కే యూనివర్సిటీ డాక్టర్ బి. జెస్సి ప్రసంగిస్తూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి సహాయపడతాయని, క్రీడలను కూడా ఒక వృత్తిగా స్వీకరించి వివిధ రంగాలలో స్థిరపడవచ్చునని తెలియజేశారు. ఈ పోటీలలో సెమీ ఫైనల్ లో ఆర్ట్స్ కళాశాలపై ఎస్ ఎల్ ఎన్ డిగ్రీ కళాశాల, ఎస్ ఎస్ జి ఎస్ కాలేజీ పై ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల గెలుపొంది ఫైనల్ కు చేరుకున్నాయని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, శత్రుజ్ఞ ,నాగేష్ తెలియజేశారు.

## మందకృష్ణను కలిసిన ఎంఎస్ఎంఈ చైర్మన్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ ఇండియా చైర్మన్ గా నియమితులైన చౌడికి కృష్ణ గురువారం విజయవాడలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని చౌడికి కృష్ణకు మందకృష్ణ అభినందిస్తూ సూచించారు.



## బ్రాహ్మణపల్లి పొలం సర్వే నెంబర్ 93 లోసర్వహక్కులు మావి

**కూడేరుమేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి సర్వే నంబర్ 93 లో తమకు ఉన్న భూమి యందు,సిపిఐ ఎంఎల్ నాయకులు కొంతమంది దౌర్జన్యంగా గుడిసెలు వేశారని నూతేటి వెంకటేశులు,నూతేటి నారాయణస్వామి, నుతేటి జైసింహ,తమ్మినేని వేణు తెలిపారు.అనంతపురంలోని లక్ష్మీ నగర్లోఉన్న వారి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.బ్రాహ్మణపల్లి సర్వేనెంబర్ 93 లో సోత్రీయం భూమిని 1943లో వారు పెద్దలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.1983లో కోర్టు నుండి తమకు అన్ని హక్కులు సంక్రమించేలా తీర్పు వచ్చిందన్నారు.1994 సంవత్సరంలో ప్రభుత్వ అధికారుల నుంచి పట్టాలు పొందినట్లు తెలిపారు. మొత్తం 134 ఎకరాలలో దాదాపు 50 మంది కుటుంబ సభ్యులకు హక్కులు ఉన్నాయన్నారు.అధికారుల నుంచి అన్ని ఒరిజినల్ పత్రాలు తమకే ఉన్నాయని, అయితే సిపిఐ ఎంఎల్ నాయకులు దౌర్జన్యంగా తమ భూమిలో గుడిసెలు వేసి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గుడిసెలు తొలగించాలని కోరితే చెరువు భూమి, ప్రభుత్వ భూమి అంటూ బెదిరింపులకుపాల్పడుతున్నారని వాపోయారు.ఇప్పటికే దీనిపై జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.ఇప్పటికైనా సిపిఐ ఎంఎల్ నాయకులు ఈ



విషయాలను అర్థం చేసుకొని ఆక్రమించిన భూమిలో గుడిసెలను తొలగించాలని డిమాండ్ చేశారు. 93 సర్వే నంబరు భూముల విషయమై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి ఇది ప్రైవేటు భూమి అని మరియు ప్రభుత్వం కాదని రిపోర్ట్ పోలీస్ వారికి , ఆర్డీవో కి ,కలెక్టర్ గారికి సమర్పించినారు ఈ సర్వే నంబరు 93 గల పొలంలోకి వెళ్లి కూడేరు ఎమ్మార్వో, కూడేరు సిఐ పోలీస్ వారు ఇది ప్రైవేటు భూమి అని కొట్టాలు మూడు రోజుల్లో తొలగించాలి అని అనౌన్స్మెంట్ తెలియజేసినారు అని వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. వెంటనే మా భూములు ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎంపీడీవోల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీవో) నూతన కార్యవర్గం గురువారం డి పి ఆర్ సి భవనంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో జిల్లా గౌరవ అధ్యక్షులుగా జిల్లా పరిషత్ సీఈవో జి. శివశంకర్, జిల్లా అధ్యక్షులుగా ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా రాప్తాడు ఎంపీడీవో బి విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరీగా గుత్తి ఎంపీడీవో డి ప్రభాకర్, జాయింట్ సెక్రటరీగా డి పి ఆర్ సి జిల్లా కోఆర్డినేటర్ సౌజన్యకుమారి, జిల్లా ట్రెజరర్ గా బొమ్మన్ హల్ ఎంపీడీవో విజయభాస్కర్, రాష్ట్ర ప్రతినిధిగా అనంతపురం ఎంపీడీవో పి దివాకర్, కార్యనిర్వాహక సభ్యులుగా లక్ష్మీనరసింహ, మమతా దేవి, కుల్లాయి స్వామి, వీర రాజు, ధనుంజయ,బీ. విజయ్ భాస్కర్, తేజోశ్న లను ఎన్నుకున్నారు.

## కల్తీ మద్యం, అక్రమ మద్యానికి కేరాఫ్.. వైసిపినే

### ఎక్సైజ్ సురక్ష యాప్ స్కానర్ కోడ్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే సునీత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అక్రమ మద్యానికైనా.. కల్తీ మధ్యానికైనా కేరాఫ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే కేరాఫ్ అడ్రస్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎక్సైజ్ సురక్ష యాప్ స్కానర్ కోడ్ ను ఎమ్మెల్యే పరిటాల సునీత గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం



చర్యలు తీసుకుంటోందన్నారు. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలుగా ఈ యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుందన్నారు. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ వివరాలు తెలుస్తాయన్నారు. ఒక వేళ స్కాన్ చేసినా వివరాలు కనిపించకపోతే అది నకిలీ మద్యంగా భావించవచ్చుని.. ఫిర్యాదు చేయకుండానే ఆ వివరాలు ఎక్సైజ్‌శాఖ దృష్టికి వెళ్తాయన్నారు. ప్రభుత్వం కల్తీ మద్యం విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది ఉండబోదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అక్రమ మద్యం ఏరులై పారిందన్నారు. ఎంతోమంది ప్రాణాలు పోవడానికి కారణమయ్యారన్నారు. అందుకే వరుసగా వైసిపి నాయకులు జైల్లోకి కూడా వెళ్లారన్నారు. ఇప్పుడు కల్తీ మద్యం వ్యవహారంలో కూడా వైసిపి నాయకుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తుందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

## రుద్ర భూమి పార్కును తలపించేలా జేసీ కసరత్తు

**- రాజమండ్రి చిత్ర కళాకారులచే శివుడి విగ్రహం ఏర్పాటు**

**- రెండు కోట్ల నిధులు కేటాయింపు**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న రుద్ర భూమిని పార్కును తలపించేలా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కార్యచరణ చేపట్టారు. ఎటు చూసినా అందమైన పూల చెట్లతో ఉద్యానవనంగా పచ్చదనం పరవశించేలా మారనుంది. గతంలో ఎటువంటి కనీస సౌకర్యాలు లేక లోపాభూఇష్టమైన ఈ రుద్రభూమి ఉద్యానవనంగా మారనుంది. దాదాపు రెండు కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా రుద్ర భూమి రూపురేఖలు మారుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రుద్ర భూమి పరిసరాలు గురువారం పరిశీలించారు. దహన సంస్కారాల నిమిత్తం స్త్రీలు స్నానం చేసి దుస్తులు మార్చుకోవడానికి గదుల నిర్మాణానికి మార్కింగ్ వేయించారు. రాజమండ్రి చిత్ర కళాకారులచే శివుడి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జేసి మాట్లాడుతూ.. దహన సంస్కరాలకు అన్ని విధాల ప్రజలకు సహకరించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో దుర్గంధ భరితంగా ఉన్న ఈ రుద్రభూమి,పచ్చదనం, పర్యావరణం, స్వచ్ఛత, వసతుల కల్పనతో కనువిందు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంత నగరంలో భారీ వర్షం..

### లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, నగర కమిషనర్ బాలస్వామి

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** వర్షాల నేపథ్యంలో గురువారం రాత్రి అనంతపురం నగరంలోని రజక్ నగర్, గౌరవ గార్డెన్స్ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామిలు పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాల వేళ





నగరంలోని నడిమివంక నుంచి ప్రవహించే నీటికి అడ్డంకులు తొలగించేందుకు చేపడుతున్న చర్యలను అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా నగర పాలక సంస్థ అవసరమైన చోట జేసిబిలను ఏర్పాటు చేస్తూ ఒక్కో పాయింట్ వద్ద ఒక్కో ఇంజనీర్ మరియు సిబ్బందిని నియమించి జేసిబిల ద్వారా నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తాచెదరాన్ని తొలగింపు పనులను అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరూరు వీరనాగేంద్రస్వామి నూతన అన్న దాసోహ ట్రస్ట్ ఏర్పాటు

అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 23: మండలానికి ఆనుకొని ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రాంతం మరూరు గ్రామంలో వెలసిన పురాతన చరిత్ర కలిగిన శ్రీ వీర నాగేంద్ర స్వామి దేవాలయ నందు నిత్య పూజలందుకుంటున్న స్వామివారి దర్శనానికి వస్తున్న భక్తులకు అన్నదాన ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా నూతన వీర నాగేంద్ర స్వామి అన్నదాసోహ ట్రస్టును దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తుల సమక్షంలో గురువారం ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన కమిటీ ట్రస్ట్ అధ్యక్షుడిగా రాగలహళ్లి కరేగౌడ్, ఉపాధ్యక్షులుగా స్థానిక మండల తెదేపా యువ నాయకుడు, కనకనపల్లి మంజు తారక్, గౌరవ అధ్యక్షుడిగా జీర్గేపల్లి నాగభూషణ్ లను మరియు 27 మంది ట్రస్ట్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసి పావగడ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్టర్ చేయించడం జరిగిందని తెలిపారు. అనంతరం వీర నాగేంద్ర స్వామి దేవాలయ కమిటీ వారిచే అన్నదాసోహ నూతన ట్రస్ట్ అధ్యక్షుడికి, ఉపాధ్యక్షుడికి , గౌరవ అధ్యక్షుడికి, కమిటీ సభ్యులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. నేటి నుండి భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మంజు తారక్ ప్రత్యేకంగా కోరారు.